జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 13 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 132 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆల్ స్టేట్ రిపోర్టర్, విలేఖరుల ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

శ్రీ పనాభవి నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com



ఆర్టీసీలో మళ్లీ గూడుపుఠాణి

అవసరం లేకున్నా గడువు తీరిన అద్దె బస్సుల పునరుద్ధరణ

పదేళ్ల పాటు నడుపుకొనేందుకు అనుమతి ఇచ్చే దిశగా అడుగులు

పెద్ద స్థాయిలో జోక్యంతో నిర్వాహకులతో సంస్థ భారీ ఒప్పందం... తెరవెనుక పెద్దయెత్తున బేరసారాలు!

అద్దె రూపంలో సాలీనా రూ.200 కోట్లు అనవసరంగా ఉఫ్

అ మొత్తంతో సొంతంగా 400కుపైగా కొత్త బస్సులు కొనొచ్చంటున్న కార్మిక సంఘాలు

అద్దె బస్సుల పునరుద్ధరణపై ముందుకెళితే ఉద్యమిస్తామని హెచ్చరిక

హైదరాబాద్:

ఆర్టీసీలో పెద్ద గూడు పుఠాణీ జరుగుతోంది. అద్దె బస్సులకు 'ఆర్టీసీని రాసిచ్చేస్తాం' అన్నట్టుగా బాగోతానికి తెరలేచింది. సొంత బస్సులు అందుబాటులోకి వస్తున్న తరుణంలో, అవసరం లేకున్నా వాటిని కొనసాగించే ప్రయత్నం జరుగుతోంది. ఏకంగా పదేళ్ల పాటు రాష్ట్రంలో దర్జాగా వాటిని తిప్పుకునేలా స్కెచ్ సిద్ధమయ్యింది. వీటి కోసం ఏడాదికి రూ.200 కోట్లకు పైగా అనవసరంగా చెల్లించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. నిత్యం నష్టాల పేరుతో బస్టాండ్లలో ప్రయాణికులకు కావాల్సిన కనీస వసతులు కూడా కల్పించని సంస్థ యాజమాన్యం బస్సు చార్జీల రూపంలో జనం నుంచి వసూలు చేసిన సొమ్మును ఇలా అద్దె బస్సుల కోసం దుబారా చేసేందుకు సిద్ధం కావడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తతంగం వెనుక పెద్దయెత్తున బేరసారాలు సాగాయనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇటీవలే గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన ఊపులో ఉన్న ఆర్టీసీ కార్మిక సంఘాలు ఈ బాగోతాన్ని ఆయుధంగా చేసుకుని దండెత్తేందుకు సిద్ధమవుతున్నాయి. అద్దె బస్సులు వద్దే వద్దని కార్మిక సంఘాలు ఎప్పట్నుంచో వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే.

సొంత బస్సులు చాలక అప్పట్లో అలా...

ఆర్టీసీలో తొలినాళ్లలో అన్నీ సొంత బస్సులే ఉండేవి. కానీ క్రమంగా సంస్థ నష్టాల్లో కూరుకుపోవటం, ప్రయాణికుల సంఖ్య పెరుగుతూ కొత్త బస్సులు ఎక్కువగా కొనాల్సి రావటంతో , అద్దె ప్రాతిపదికన ప్రైవేటు బస్సులు తీసుకోవటం ప్రారంభించారు. వీటి సంఖ్యను తొలుత 5 శాతం నుంచి ప్రారంభించి క్రమంగా 17 శాతానికి పెంచుతూ వచ్చారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత సంస్థ పూర్తిగా నష్టాల్లో చిక్కుకోవటంతో, అద్దె బస్సుల సంఖ్యపై ఉన్న సీలింగ్ ఎత్తేసి వాటిని ఇబ్బడి ముబ్బడిగా తీసుకుంటూ సొంత బస్సుల కొనుగోలును పరిమితం చేశారు. మ్యాప్‌లు చూడండి దీంతో ఆర్టీసీలో అద్దె బస్సుల సంఖ్య క్రమంగా 35 శాతాన్ని మించింది. ఇక అద్దె బస్సుల నిర్వాహకులకు కిలోమీటరుకు నిర్ధారిత మొత్తం చొప్పున ఆర్టీసీ ప్రతినెలా చెల్లిస్తోంది. వాటిల్లో ఆర్టీసీ నుంచి కండక్టర్, నిర్వాహకుల తరఫున డ్రైవర్ ఉంటున్నారు. అదే సొంత బస్సులను నడపాలంటే ఒక్కో బస్సుకు ఇద్దరు డ్రైవర్లు, ఇద్దరు కండక్టర్లు (రెండు షిఫ్టులు) చొప్పున ఉండాల్సి రావటంతో వారి రూపంలో భారీగా వేతనాల పద్దు పెరుగుతోంది. అద్దె బస్సులతో ఈ పద్దుతో పాటు బస్సుల కొనుగోలు వ్యయం కూడా తగ్గుతుండటంతో ఆర్టీసీ క్రమంగా అద్దె బస్సుల వైపు మొగ్గు చూపింది.

ఎలక్ట్రిక్ బస్సుల రాకతో...

హైదరాబాద్ నగరంలో ఆర్టీసీ బస్సులన్నీ ఎలక్ట్రిక్‌వే ఉండాలని ప్రభుత్వం గతంలోనే నిర్ణయం తీసుకున్న సంగతి విదితమే. ఈ క్రమంలో పీఎం ఈ--డ్రైవ్ పథకం కింద రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 2,200 బస్సులు మంజూరు చేసింది.

ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు -మీ సేవ డోర్‌స్టెప్ డెలివరీ



ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా అందించేందుకు ఈఎస్‌డీ శాఖ,

తెలంగాణ ప్రభుత్వం, సైబరాబాద్ పోలీస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

మరియు ఎస్‌సీఎస్‌సీ సంయుక్త కార్యక్రమం.



రెండోసారి తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్

రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కర్నాల శైలజ నియామకం

హైదరాబాద్ । నవంబర్ 12, 2026 తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా రెండోసారి నియమితులైన సందర్భంగా, ఈరోజు నియామక ఉత్తర్వులు అందుకోవడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని కర్నాల శైలజ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మరోసారి రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి అల్కా లాంబా గారికి, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ శ్రీ మధు యాష్కీ గౌడ్ గారికి, మహిళా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీమతి కమలాక్షి గారికి, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, బి. మహేష్ గారికి, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

వీడీ కాన్ఫరెన్స్ గవర్నింగ్ కౌన్సిల్ ఎన్నికలు ఏకగ్రీవం

2

కరువు రైతులకు రుణ ఉపశమనం కల్పించాలి

ఆర్‌బీఐ మార్గదర్శకాల మేరకు రుణాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలి

బ్యాంకర్ల ను ఆదేశించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

జల్‌పల్లి, మైలార్‌దేవ్‌పల్లిలో ఇందిరమ్మ టవర్లకు శంకుస్థాపన

రాజేంద్రనగర్‌లో లక్కీ డ్రా ద్వారా ఇళ్ల కేటాయింపు



ప్రజా సమస్యలపై పరమేశ్వర్ రెడ్డి పోరాటం

హెచ్ ఏం డబ్ల్యు ఎస్ ఎస్ బి ఈ.డి పంకజ ను కలిసి వినతి

ఉప్పల్,నవంబర్12, (ప్రజాజ్యోతి) ఉప్పల్ నియోజకవర్గంలో త్రాగునీరు,డ్రైనేజీ సమస్యలపై ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి గురువారం హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ ను కలిసి వినతిపత్రం అందజేశారు

ప్రధానంగా లేవనెత్తిన సమస్యలు

రామంతాపూర్ శ్రీనగర్ కాలనీ,ఓల్డ్ రామంతాపూర్ హోమియోపతి హాస్పిటల్ గోఖలే నగర్,రాజేంద్ర నగర్,బాలాజీ నగర్,ఆనంద్ నగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్లు ఏర్పాటు. ఉప్పల్ డివిజన్ –స్వరూప్ నగర్,న్యూ భారత్ నగర్,శాంతి నగర్,వినాయక్ నగర్ ,సాయి బాబా కాలనీ,వెంకటేశ్వర కాలనీ,హనుమసాయి నగర్,శ్రీరమణ పురం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్లు ఏర్పాటు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ రామ్ రెడ్డి నగర్ – వాటర్ పొల్యూషన్, వెంటనే కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్లు ఏర్పాటు. రామంతాపూర్ బాగాయత్ – కొత్త



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలి.రామంతాపూర్ చర్చి కాలనీ లో కొత్త వాటర్ పైపు లైన్ ఇంటింటి కనెక్షన్ వెంటనే పనులు పూర్తి చేయాలని ఈ డి పంకజ ను కోరారు

ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ:

“ఉప్పల్ నియోజకవర్గం లో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ప్రజలు నీళ్లు లేక, కలుషిత నీళ్లు తాగి ఇబ్బంది పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి యుద్ధ



ప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలి. టెండర్ పూర్తయిన చోట పనులు వేగవంతం చేయాలి” అని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రథమ కర్తవ్యం

ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు పెద్ది రాజుసందీప్ కుమార్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,వెంకట్ రెడ్డి నగర్ అధ్యక్షులు నామ్ రాజీ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బాలయ్య బాబు, సల్ల ప్రభాకర్ రాఘవేంద్ర నవీన్, పాండు పాల్గొన్నారు

వీదీ కాన్ఫరెన్స్ గవర్నింగ్ కౌన్సిల్ ఎన్నికలు ఏకగ్రీవం

960 సంఘాల సమిష్టి మద్దతుతో నూతన నాయకత్వం ఎన్నిక

ఐక్యత, పునర్నిర్మాణం దిశగా మరో ముందడుగు

మెనోనైట్ బ్రద్రెన్ కాన్ఫరెన్స్ పరిధిలోని సుమారు 960 సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, వివిధ గ్రూపుల సమిష్టి సహకారంతో నూతన గవర్నింగ్ కౌన్సిల్ (+జ) ఎన్నికలు ఎం.బి. మిషన్ కాంపౌండ్, మహబూబ్‌నగర్‌లో ఏకగ్రీవంగా జరిగాయి. వివిధ ఫీల్డుల నుంచి హాజరైన సుమారు 2,000 మంది స్త్రీ, పురుషుల సమక్షంలో, 53 మంది డెలిగేట్లు నూతన నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

భారీ జనసమూహం మధ్య అత్యంత గంభీరంగా నిర్వహించిన ఈ ఎన్నికల ప్రక్రియలో నాయకత్వ ఎంపిక ఏకగ్రీవంగా జరగడం వీదీ కాన్ఫరెన్స్‌లో ఐక్యత, సమిష్టి బాధ్యత, సంస్థాగత పునరుద్ధరణ పట్ల సభ్యులకున్న ఆకాంక్షకు నిదర్శనంగా నిలిచింది.

నూతనంగా ఎన్నికైన గవర్నింగ్ కౌన్సిల్

1.ప్రెసిడెంట్: రెవ. డా. జ. గా. జోయెల్

2.వైస్ ప్రెసిడెంట్: సహో. ఖ. జు. రాజారత్నం

3.జనరల్ సెక్రటరీ: రెవ. గా. శ్యామ్ రావు

4.అసోసియేట్ సెక్రటరీ: రెవ. జు. ప్రసాద్

5.కోశాధికారి: రెవ. బండారి ప్రసాద్

ఎగ్జిక్యూటివ్ సభ్యులు:

సహో. ఎ. వందనం

సహో. +. +. పాల్

సంస్థ పునర్నిర్మాణం, అభివృద్ధే నూతన నాయకత్వం లక్ష్యం

సుమారు 960 సంఘాలతో విస్తరించి ఉన్న వీదీ కాన్ఫరెన్స్‌ను తిరిగి అభివృద్ధి పథంలో నడిపించడం నూతన గవర్నింగ్ కౌన్సిల్ ముందున్న ప్రధాన కర్తవ్యమని నూతన అధ్యక్షులు రెవ. డా. జ. గా. జోయెల్ పేర్కొన్నారు. గత కొంతకాలంగా నిలిచిపోయిన సంస్థాగత కార్యక్రమాలను పునరుద్ధరించడం, కోల్పోయిన సంస్థ ఆస్తులను తిరిగి పొందేందుకు చట్టపరమైన చర్యలు చేపట్టడం, ప్రస్తుతం ఉన్న ఆస్తులను సమర్థవంతంగా పరిరక్షించడం, ఆర్థిక వ్యవహారాల్లో పూర్తి పారదర్శకతను పాటించడం తమ ప్రాధాన్యతలని ఆయన స్పష్టం చేశారు.

అదేవిధంగా వీదీ కాన్ఫరెన్స్ పరిధిలోని అన్ని అనుబంధ



విభాగాలను (ూబజ్ఞఅశ్రీఱుతీఎ దీశీఎఅవం) బలోపేతం చేసి, వాటి ద్వారా నిలిచిపోయిన కార్యక్రమాలను తిరిగి ప్రారంభించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్య, సామాజిక, ఆధ్యాత్మిక రంగాల్లో సంస్థ గత వైభవాన్ని పునరుద్ధరించేందుకు సమష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సగరులను బిసి ఎ లో చేర్చాలి

బిసి కమిషన్ ముందు సగర సంఘం నాయకుల మొర

వాస్తవ పరిస్థితుల పై అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వినతి





శేరిలింగంపల్లి,నవంబర్ 12 (ప్రజాజ్యోతి): ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో వెనుకబాటుకు లోనైన సగరులను బిసి–డి నుంచి ఏ లోకి మార్చాలో చేర్చాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర నాయకత్వం బిసి కమిషన్ ముందు మొరపెట్టుకుంది.గురువారం ఖైరతాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్,తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి ల ముందు హాజరై సగర ఉప్పరుల జీవనస్థితిగతులను విన్నవించారు. తెలంగాణ సగర సంఘం అధ్యకుడు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు.సగర ఉప్పరులు కులవృతిపై ఆధారపడి ఎక్కడ నిర్మాణ పని ఉంటే అక్కడికి వెళ్ళి దినసరి కూలీలుగా జీవనం కొనసాగిస్తూ విద్య,ఉపాధి, ఆర్థిక, రాజకీయ సామాజిక కోణాలలో అతి వెనుకబాటుకు గురయ్యారని తెలిపారు.బిసి డి లో ఉన్న అగ్రకులస్తుల తో చేర్చటం వలన తీవ్ర అన్యాయానికి గురయ్యారని తెలుపుతూ,వాస్తవ పరిస్థితులను సగరుల దైనందిన జీవితాలపై అధ్యయనం చేసి బిసి–ఏ లో చేర్చే విధముగా ప్రభుత్వానికి సూచించాలని సగర సంఘం నాయకులు కోరారు.ఈ విన్నపాన్ని పరిగణలోకి తీసుకున్న బిసి కమిషన్ చైర్మన్, సభ్యులు మాట్లాడుతూ... సగర నాయకులు తెలిపిన విజ్ఞాపనలు వాస్తవానికి దగ్గర ఉన్నాయని, నిర్మాణ రంగంలో వారు అనేక ప్రదేశాలు తిరుగుతూ సంచార జాతులవలె బ్రతుకుతున్నారని అన్నారు.ఒక కుల సంఘాన్ని గ్రూప్ మార్చడం వెనకాల తీవ్రమైన కృషి, సాధ్యసాధ్యాలు పరిగణలోకి తీసుకోవలసి ఉంటుందని అన్నారు.ఈ విషయంపై అధ్యయనం చేసి సగరులకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర,ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు ఉదయ్ సగర,రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సగర,మోడల ఆంజనేయులు సగర, దిండి శేఖర్ సగర, కమతం వేణుగోపాల్ సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ సగర,ప్రచార కార్యదర్శి కోఎటి రాజశేఖర్ సగర,గ్రేటర్ అధ్యక్షులు మోడల మోడల రవి సగర,రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు అతినరపు విజయలక్ష్మి సగర, ప్రధాన కార్యదర్శి సూర జయమ్మ సగర, కోశాధికారి అస్కానీ గాయత్రి సగర, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సాగర్,యాదాద్రి జిల్లా అధ్యక్షులు నరసింహ సగర,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదగిరి సగర,నల్గొండ జిల్లా అధ్యక్షులు నేర్లకంటి రవి సగర,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దేవునూరి శ్రీనివాస్ సగర,వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్ రాయుడు సగర,యువజన సంఘం నాయకులు కుమార్ సగర, గ్రేటర్ కోశాధికారి ఇంకా మర్క సతీష్ సగర తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్,నవంబర్12, (ప్రజాజ్యోతి) బీరప్ప గడ్డ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో ఏర్పాటు చేసిన జీవన్ స్ప్రింగ్స్ వాటర్ ఫిల్టర్ ని జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి లాంచనంగా ప్రారంభించారు.

బ్యాంక్ కాలనీ అధ్యక్షులు

ఎండీ గఫూర్ కుమారుడు ఎండీ మన్నన్ ఏర్పాటు చేసుకున్న వాటర్ ఫిల్టర్ ని ప్రారంభించిన అనంతరం జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవడం నిజంగా కూడా చాలా సంతోష దాయకమని మన్నన్ నీ అభినందిస్తూ ఏర్పాటు చేసుకున్న వాటర్ ఫిల్టర్ ఉపాధి ద్వారా మంచి పేరు తెచ్చుకొని భవిష్యత్తులో అంచలంచలుగా ఎదగాలని అన్నారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్దం శ్రీనివాస్ యాదవ్, రోహిత్ బెస్త, శ్యామ్, ఆజాద్, బాలు బ్యాంక్ కాలనీ శేఖర్, రమేష్, కాలనీ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.



‘ది రిజర్వ్’ విల్లా ప్రాజెక్టుకు భూమిపూజ



హైదరాబాద్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) : అమరావతి రాజధాని ప్రాంతంలోని మంగళగిరిలో హైదరాబాద్‌కు చెందిన మిరానా రియాల్టీ సంస్థ చేపట్టనున్న ‘ది రిజర్వ్’ లగ్జరీ విల్లా ప్రాజెక్టుకు గురువారం భూమిపూజ నిర్వహించారు. 9.5 ఎకరాల విస్తీర్ణంలో రూ.59 అత్యాధునిక విల్లాలను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో 4, 5 పడక గదుల విల్లాలు, క్లబ్‌హౌస్, నాలుగు కార్ల పార్కింగ్ తదితర ఆధునిక సదుపాయాలు కల్పించనున్నారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ మురళీకృష్ణ యార్లగడ్డ మాట్లాడుతూ అమరావతి అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, మహా న్యూస్ ఎండీ మారేళ్ల వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనుల పర్యవేక్షణ



ఉప్పల్, నవంబర్12,(ప్రజాజ్యోతి): సాయినగర్ కాలనీలో రూ.9 లక్షల వ్యయంతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ గురువారం పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు రావూఫ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మరో 20 పైపులు అవసరమున్నట్లు తెలియజేయగా, వెంటనే జలమండలి మేనేజర్ రోహిత్ తో ఫోన్ ద్వారా మాట్లాడి అదనంగా 20 పైపులు తెప్పించి, సాయినగర్ కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తిస్థాయి లో పూర్తి చేయాలని కోరడం జరిగింది కాలనీవాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం



హైదరాబాద్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) : బిఎల్ఎస్ ఇంటర్నేషనల్ నిర్వహణలో ఆదిలాబాద్‌లోని విద్యానగర్‌లో నూతన ఆధార్ సేవా కేంద్రం(ఏఎస్కే)ను గురువారం అడిషనల్ కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు చేతుల మీదుగా ప్రారంభించినట్లు బిఎల్ఎస్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ కేంద్రంలో ఆధార్ నమోదు, వ్యక్తిగత వివరాలు, బయోమెట్రిక్ అప్‌డేట్లతో పాటు ఇతర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నాలుగు కిట్లతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా రోజుకు 200 నుంచి 250 మందికి సేవలు అందించనున్నట్లు తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు.

ఇండ్ల స్థలాలు కోల్పోతున్న వారికి తగు న్యాయం చేయాలి:

ఇంద్రారెడ్డి నగర్ ఆల్విన్ కాలనీ వాసులు పిఎసి చైర్మన్ గాంధీ కి వినతి

శేరిలింగంపల్లి,నవంబర్ 12 (ప్రజాజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ లో నూతనంగా నిర్మించబోయే మియాపూర్ చౌరస్తా రోడ్డు ఫ్లై ఓవర్,అండర్ పాస్ నిర్మాణంలో భాగంగా ఇండ్లు,స్థలాలు కోల్పోతున్న వారు,ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ వాసులు తగు న్యాయం చేయాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది.ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ వాసులు మాట్లాడుతూ... మియాపూర్ ఫ్లై ఓవర్ నిర్మాణం వలన స్థలాలు, మరియు ఇండ్లు కోల్పోతున్న మాకు తగిన న్యాయం చేయాలని,మాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అదుకోవాలని కాలనీ వాసులు పిఎసి చైర్మన్ గాంధీ కి విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... మియాపూర్ ఫ్లై ఓవర్ నిర్మాణం అండర్ పాస్





వలన రోడ్డు పక్కన ఉన్న ఇండ్లు కోల్పోతున్న బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని,ఎవరు అధైర్య పడకూడదు అని,ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని,అందరికీ ఆమోదయోగ్యంగా నష్టపరిహారం వచ్చేలా చూస్తానని,ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తానని, అందరికీ టిడిఆర్ అందేలా చూస్తామని,అందరికీ ఆమోదయోగ్య విధంగా మియాపూర్ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.నిత్యం పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా,ట్రాఫిక్ రహిత సమాజం కోసం,ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఫ్లై ఓవర్ ను నిర్మించడం జరుగుతుంది అని,ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని, ప్రతి ఒక్కరు సహకరించాలని,,రోడ్డు విస్తరణ,ఫ్లై ఓవర్ నిర్మాణం వలన ట్రాఫిక్ కష్టాలుతప్పునని,సమయం,ఎఇంధనం ఆదా అవునని ,ప్రజలకు సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో ఇంద్రారెడ్డి రెడ్డి ఆల్విన్ కాలనీ వాసులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

రవాణా శాఖ ఆధ్వర్యంలో జీరో ఫాటాలిటీ డిస్ట్రిక్ట్స్(ఖీణ)పై ఒకరోజు అవగాహన కార్యక్రమం





ఇబ్రహీంపట్నం నవంబర్ 12 ప్రజాజ్యోతి: రోడ్డు ప్రమాదాలను తగ్గించి, రోడ్డు ప్రమాద మరణాలు లేని జిల్లాగా రంగారెడ్డి జిల్లాను తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) శారదాదేవి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సేవ్‌లైఫ్ ఫౌండేషన్ (ఝుజమా×ఖీజు ఖీశీబఅఝ్ఞఅశీఅ) సహకారంతో జీరో ఫాటాలిటీ డిస్ట్రిక్ట్స్ (ఝవతీశీ ఖీఝ్ఞుశ్రీఝ్ఞఎ ణఅర్తీఅఝ్ఞం --ఝ్ఞఖీణ) కార్యక్రమంపై ఒకరోజు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ అఫ్రీన్ సిద్ధిఖీ, జిల్లా రవాణా అధికారి కె. వాసుదేవరావు, రోడ్లు మరియు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. రణేష్, రోడ్ సేఫ్టీ కన్సల్టెంట్ ధన్‌రాజ్ గౌడ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు సాయి శ్రుతి, బి. స్వాతి, ఎం. రాఘవులు తదితరులు హాజరయ్యారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ శాఖ, రోడ్లు మరియు భవనాల శాఖ (=ఉదీ), జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (చీనాూ×), వైద్య ఆరోగ్య శాఖలకు చెందిన అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న అంశాల గుర్తింపు, ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల (బ్లాక్ స్పాట్స్) గుర్తింపు, రహదారుల మౌలిక సదుపాయాల మెరుగుదల, రోడ్డు భద్రతా ప్రమాణాల అమలు, ప్రమాద బాధితులకు సత్వర వైద్య సహాయం అందించే అత్యవసర స్పందన వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వివిధ శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను శాస్త్రీయంగా విశ్లేషించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని కార్యక్రమంలో వివరించారు. రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రమాదాల తీవ్రతను తగ్గించే చర్యలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరాన్ని అధికారులు నొక్కిచెప్పారు. రంగారెడ్డి జిల్లాను జీరో ఫాటాలిటీ డిస్ట్రిక్ట్‌గా తీర్చిదిద్దడం ద్వారా విలువైన మానవ ప్రాణాలను కాపాడటమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకు అన్ని సంబంధిత శాఖలు సమష్టి బాధ్యతతో పనిచేయాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు --మీ సేవ డోర్‌స్టెప్ డెలివరీ

ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా అందించేందుకు ఈఎస్‌డీ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, సైబరాబాద్ పోలీస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు ఎస్‌సీఎస్‌సీ సంయుక్త కార్యక్రమం.





శేరిలింగంపల్లి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా అందించాలనే లక్ష్యంతో, తెలంగాణ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ శాఖ, సైబరాబాద్ పోలీస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్, గచ్చిబౌలిలో ప్రజల సౌకర్యం కోసం సమన్వయ కార్యక్రమం నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో వివిధ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల,గేటెడ్ కమ్యూనిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం.రమేష్,ఐపీఎస్; సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా. జి. శ్రీజన, ఐఏఎస్; తెలంగాణ ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖలో ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ కమిషనర్ టి.రవి కిరణ్, ఐఎఫ్ఎస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టి.రవి కిరణ్, ఐఎఫ్ఎస్ మీ సేవ డోర్‌స్టెప్ డెలివరీ సేవలను పరిచయం చేశారు.ఈ సేవ ద్వారా శిక్షణ పొందిన, ధృవీకరించిన ప్రతినిధులు నేరుగా ఇంటికి వచ్చి ప్రభుత్వ సేవలను అందిస్తారు.దీనివల్ల ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. ముఖ్యంగా వృద్ధులు,దివ్యాంగులు, ఉద్యోగులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.ఈ కార్యక్రమంలో మీటికెట్ యాప్‌ను కూడా పరిచయం చేశారు.ఈ యాప్ ద్వారా సిటీ బస్సు, మెట్రో టికెట్లు బుక్ చేసుకోవడంతో పాటు బస్ పాస్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు, వాటిని రెన్యువల్ చేసుకోవచ్చు.జూ పార్కులు,ఇతర పార్కుల టికెట్లను కూడా బుక్ చేసుకోవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం,డిజిటల్ సేవలపై అవగాహన పెంచడం ఎస్‌సీఎస్‌సీ లక్ష్యంగా పెట్టుకుంది.ప్రజల సౌకర్యం,భద్రత మెరుగైన జీవన ప్రమాణాల కోసం ప్రభుత్వ శాఖలు,పోలీస్ విభాగం, పరిశ్రమలు మరియు నివాస సముదాయాలతో కలిసి ఎస్‌సీఎస్‌సీ నిరంతరం పనిచేస్తుంది.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.!

కార్మికులను బానిసలుగా చూస్తున్న శానిటేషన్ ఇన్ స్పెక్టర్ జానకి.?

ఆమెపై తగు చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్

మున్సిపల్ మేనేజరుకు మెమోరండం అందజేత

ఇబ్రహీంపట్నం నవంబర్ 12 ప్రజాజ్యోతి: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులను శానిటేషన్ ఇన్ స్పెక్టర్ జానకి మానసిక ఒత్తిడితో కార్మికులను ఇబ్బంది పెడుతుందని, సిఐటియు నాయకులు ఎల్లేశా అన్నారు. ఇబ్రహీంపట్నం సిబ్బంది కొరత తక్కువ ఉన్న, ఒత్తిడిలోనూ కార్మికులు నిధులు నిర్వహిస్తున్నప్పటికీ, ఎస్ఫై జానకి కార్మికులను పని ఒత్తిడితో వేధిస్తున్నారు. ఎంత పని చేసినా చేయలేదని ఇబ్బంది పెట్టడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఉన్నతాధికారులు ఆమె పై చర్యలు తీసుకోవాలని



మున్సిపల్ కార్మికులు కోరారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటిలో మూడు సంవత్సరాల నుండి కార్మికులకు రావాల్సిన నూనె, బట్టలు, సబ్బులు ఇవ్వడం లేదు. పిఎఫ్ డబ్బులు కార్మికుల అకౌంట్లో పడ్డాయని మెసేజ్ కూడా రావడం లేదు. ఐడి కార్డులు కూడా చాలామందికి లేవు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ వెంటనే కార్మికుల సమస్యలు తీర్చాలని, ఇబ్రహీంపట్నం మున్సిపల్ మేనేజర్ వెంకట శివయ్యకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పెద్దగారి లక్ష్మయ్య, కార్యదర్శి బండారి యాదయ్య, కోశాధికారి కొండ్రురాజు, ఏదుల్లా రాంబాబు, ఎలుక యాదగిరి, మహేష్, యాదయ్య, నర్సింహ, అండాలు, గాలమ్మ బాలముని, వినోద్, బాబురావు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

బాలాజీ నగర్ సమస్యలపై క్షేత్రస్థాయిలో పర్యటన

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్



ఉప్పల్, నవంబర్ 12, (ప్రజాజ్యోతి):రామంతపూర్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీవాసుల విన్నపం మేరకు గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాలనీవాసులు తమ సమస్యలను వివరించగా వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపిస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మహమ్మద్ రఫీక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ కాలనీ వాసులు శివశంకర్, మహమ్మద్ అలీమ్, గంగపుత్ర భాస్కర్, నార్ల అశోక్ రాజ్ కుమార్, ఎం.డి. షటిల్, చోటు భాయ్ తదితరులు పాల్గొన్నారు

బంతి గతంలోలా ఎక్కువగా స్వింగ్ కావడం లేదు



హైదరాబాద్ (ప్రజాజ్యోతి) ఆధునిక వైట్‌బాల్ క్రికెట్‌లో బ్యాటర్ల దూకుడు పెరుగుతున్న నేపథ్యంలో ఫాస్ట్ బౌలర్లు తమ బౌలింగ్ శైలిని ఎప్పటికప్పుడు మార్చుకోవాల్సిన అవసరం ఉందని న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలింగ్ దిగ్గజం ట్రెంట్ బౌల్ట్ అభిప్రాయపడ్డాడు. గతంలో మాదిరిగా బంతి ఎక్కువగా స్వింగ్ కాకపోవడం వల్ల ఫాస్ట్ బౌలర్లకు సవాళ్లు పెరిగాయని ఆయన పేర్కొన్నాడు. జాయెద్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న 2026 అబుదాబీ టీ10 టోర్నీలో ఎమిరేట్స్ ఈగల్స్ తరఫున ఆడుతున్న బౌల్ట్, ఫాస్ట్ బౌలింగ్‌లో వచ్చిన మార్పులు, కొత్త బంతితో బౌలింగ్ చేసే నిపుణుడిగా తన ప్రయాణం నుంచి డెత్ ఓవర్లలో సమర్థవంతమైన బౌలర్‌గా మారిన తీరు, అలాగే టీ10 వంటి స్వల్ప ఫార్మాట్‌లో ఒకటి రెండు డాట్ బాల్స్ కూడా ఎంత కీలకమో వివరించాడు. ఎమిరేట్స్ ఈగల్స్ విజయంలో కీలక పాత్ర పోషించిన అనంతరం బౌల్ట్ మాట్లాడుతూ, “బంతి గతంలో మాదిరిగా ఇప్పుడు అంతగా స్వింగ్ కావడం లేదు. ప్రపంచవ్యాప్తంగా భారీ స్కోర్లు నమోదవుతున్నాయి. పదేళ్ల క్రితం ఇలాంటి స్కోర్లు నమోదవుతాయని మనం ఊహించామా? కచ్చితంగా లేదు. అయితే భవిష్యత్తులో ఈ ఆట ఎటువైపు వెళ్తుందో చెప్పలేం” అని పేర్కొన్నాడు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

బీజేపీ పారిశ్రామిక కార్మిక విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శివపుర మల్లికార్జున

నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు



ఎల్బీనగర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి) భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్మిక విభాగం (లేబర్ సెల్)లో పారిశ్రామిక కార్మికుల విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శివపుర మల్లికార్జున నియమితులయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ సిద్ధాంతాలు, కార్మికుల సంక్షేమం పట్ల నిబద్ధతను గుర్తించి ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి, కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక విభాగం కన్వీనర్ అంద శ్రీనివాస్ సూర్యాపేట జిల్లా కార్మిక సెల్ కన్వీనర్ పాలకుర్తి శేషగిరిరావు మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుద

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



కేశంపేట నవంబర్ 12 ప్రజా జ్యోతి కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఇంచార్జీ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ లెక్చరర్స్ యూనిఫాం పంపిణీ చేశారు కళాశాల విద్యార్థులో సమానత్వ భావన, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో యూనిఫాం ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మొహమ్మద్ ఆసిఫ్, సదానంద గౌడ్, రాణి అస్మా , నాగయ్య , లక్ష్మీ రాజ్ , మల్లేష్ నాన్ టీచింగ్ సిబ్బంది శ్రీనివాస్, తిరుపతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు

సీఎం చేతుల మీదుగా రామంతాపూర్ పెద్ద చెరువు నివాసితులకు ఇళ్ల పట్టాల పంపిణీ

మొత్తం 34 మంది నిరుపేదలకు మల్లాపూర్ లో డబుల్ బెడ్‌రూం ఇళ్ళ కేటాయింపు
బుధవారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు,
మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే సాధ్యమైందని హర్షం వ్యక్తం చేసిన లబ్ధి దారులు
లబ్ధిదారులను కలిసి ఇళ్ల పట్టాలు అందజేసిన హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి,





ఉప్పల్, నవంబర్ 12, (ప్రజాజ్యోతి) సీఎం రేవంత్ రెడ్డి సారధ్యం లోని ప్రజా ప్రభుత్వం హైడ్రా ద్వారా చెరువుల పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు చేపట్టి గుడిసెలు కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు పునరావాసం కల్పిస్తోంది. ఇందులో భాగంగానే బుధవారం మాదాపూర్‌లోని తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవం సందర్భంగా వేదికపైనే ఇళ్ల పట్టాలు అందజేసి, తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని మరోసారి నిరూపించింది. రామంతాపూర్ పెద్ద చెరువు పరిధిలోని 34 మంది లబ్ధిదారుల తో పాటు ఇతర ప్రాంతాల్లో ఇళ్లు కోల్పోయిన నిరుపేదలు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భం గా ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధి దారులు ఆనందం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్నా, తమ గోడు ఎవరూ పట్టించుకోలేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సమస్యలను పూర్తిగా విస్మరించిందని,కానీ సీఎం రేవంత్ రెడ్డి సారధ్యం లోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తమకు ఇళ్ల పట్టాలు అందజేసిందని తెలిపారు. మా సొంతింటి కల నిజం చేసిన సీఎం రేవంత్ రెడ్డి మా సమస్యను పలుమార్లు సీఎం కి దృష్టికి తీసుకెళ్లి, డబుల్ బెడ్‌రూం ఇళ్ళ పట్టాలు వచ్చేలా కృషి చేసిన ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి రుణపడి ఉంటామన్నారు. అదేవిధంగా, పలుమార్లు మా గుడిసెలను సందర్శించి, మీకు ఎలాంటి భయం లేదని, మీకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళ పట్టాలు ఇప్పించే బాధ్యత నాది అంటూ భరోసా కల్పించిన స్థానిక హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి కృషి మరువలేమన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే లక్షలు విలువజేసే సొంతిల్లు సాకారం అవుతోందని, మా పేదల జీవితాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడూ మద్దతుగా నిలుస్తామని తెలిపారు. కాగా కొంతమంది లబ్ధిదారులకి ఇళ్ల పట్టాలు అందజేసిన అనంతరం, హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. "మా హబ్సీగూడ డివిజన్ పరిధిలోని రామంతపూర్ పెద్ద చెరువులో గుడిసెలు వేసుకొని దశాబ్దాలుగా నివసిస్తున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు రావడం ఎంతో సంతోషంగా ఉంది. నిరుపేదల సొంతింటి కల నిజం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, మందుముల పరమేశ్వర్ రెడ్డి కి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను." అని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీలో హబ్సీగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ నాయక్, గుండు రాజన్న, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వాసు నాయక్, సుమన్ నాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ హీటర్లతో ఎకోలింక్ ఉత్పత్తుల విస్తరణ



హైదరాబాద్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) : ప్రముఖ లైటింగ్ సంస్థ సిగ్నిఫై తన ఎకోలింక్ బ్రాండ్‌లో స్మార్ట్ వాటర్ హీటర్లు, వింటర్‌కంఫర్ట్ ఆయిల్ ఫిల్డ్ రేడియేటర్ రూమ్ హీటర్లను ప్రవేశపెట్టినట్లు సిగ్నిఫై గ్రేటర్ ఇండియా సీఈఓ, ఎండీ సుమిత్ జోషి గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కన్స్యూమర్ బిజినెస్ విభాగం అధిపతి సి.అరుణ్ కుమార్ తోకలసి ఆయన మాట్లాడుతూ థర్మోక్వాడ్ స్మార్ట్ వాటర్ హీటర్లను వైజ్ యాప్, అమెజాన్ అలెక్సా, గూగుల్ అసిస్టెంట్, యాపిల్ సిరి ద్వారా నియంత్రించుకోవచ్చని తెలిపారు. వీటిలో అధునాతన భద్రత, తుప్పు నిరోధక సాంకేతికతతో పాటు వింటర్‌కంఫర్ట్ హీటర్లలో సూపర్ టర్బో పీటీసీ సాంకేతికతను అందించినట్లు చెప్పారు. గరిష్ఠంగా పదేళ్ల ట్యాంక్ వారంటీ, రూమ్ హీటర్లకు రెండేళ్ల వారంటీ అందిస్తున్నట్లు తెలిపారు.

జికెఎస్ హాస్పిటల్ ప్రారంభోత్సవం

ముఖ్య అతిథిగా పాల్గొన్న మారబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి,నవంబర్ 12 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి, స్ట్రీట్ నంబర్ 3లో నూతనంగా ఏర్పాటు చేసిన జీకేఎస్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. డాక్టర్ కుమార్ ప్రత్యేక ఆహ్వానం మేరకు శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, జీకేఎస్ హాస్పిటల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కుమార్ కి అభినందనలు తెలియజేస్తూ, ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. జీకేఎస్ హాస్పిటల్ మరింత అభివృద్ధి చెంది,ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులూ,కార్యకర్తుల తదితరులు పాల్గొన్నారు.



యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సదర్ మహోత్సవం

పాల్గొన్న బడుగుల లింగయ్య యాదవ్, జైపాల్ యాదవ్,రఘునాథ్ యాదవ్,బేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సదర్ మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ బడుగుల లింగయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, బీసీ కులాల ఐక్యవేదిక బేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ... సదర్ పండుగ అంటే ఐక్యమత్యం చిహ్నం ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో ఉండి విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సామాజిక వాటర్ కోసం కృషి చేయాలి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సదర్ పండుగని తెలంగాణ రాష్ట్ర పండుగ గుర్తించడం చాలా సంతోషదాయకమైన సదర్ పండుగని 33 జిల్లాలకు కూడా పండుగను ప్రభుత్వం ఖర్చులతో నిర్వహించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.యాదవులకు పాడి పరిశ్రమలు నిర్వహించుకునే విధంగా ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని, పశువులకు దానా పండించుకోవడానికి బోర్ వేలు సౌకర్యం కల్పించి, పాలకు గిట్టుబాటు ధర కల్పించాలని, అందుకూ ప్రభుత్వం సబ్సిడీ రేట్లు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, ప్రజా ప్రతినిధులు, యాదవ్ సంఘం నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొని దీపావళి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో

సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అలరించిన భరత నాట్యం





ఉప్పల్, నవంబర్ 12, (ప్రజాజ్యోతి): ఉప్పల్ మినీ శిల్పారామం లో స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో సందర్భంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గురువారం గరిమెళ్ళ సత్య ప్రసూనా శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి అలరిపు, బొమ్మ బొమ్మతా,కావడి చిందు, సదాశివ కౌత్వం,అంబ శాంభవి,బాలకనకయ్య,శబ్దం బాలకనకయ్య, అఖిలాండేశ్వరి, తిల్లాన, మంగళం అంశాలను కళాకారులూ ఆధ్య, శ్రేయన్ని , హేమంత్ ,భవ్య, సాంచి ,నమశ్వి ,వాణీశ , మేధ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
జల్‌పల్లి, మైలార్‌దేవ్‌పల్లిలో ఇందిరమ్మ టవర్లకు శంకుస్థాపన
రాజేంద్రనగర్‌లో లక్కీ డ్రా ద్వారా ఇళ్ల కేటాయింపు
పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఎమ్మెల్యేలు
సబితా ఇంద్రారెడ్డి, ప్రకాష్ గౌడ్,జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి





రాజేంద్రనగర్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) పేదల సొంతింటి కలను సాకారం చేసి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లిలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, ప్రకాష్ గౌడ్,జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రాజేంద్రనగర్‌లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల లక్కీ డ్రా, కేటాయింపుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 30 వేల మంది ప్రజలు, లబ్ధిదారులు హాజరయ్యారు.

హైదరాబాద్‌లో 23 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్లు

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎకరా రూ.250 కోట్ల నుంచి రూ.270 కోట్ల వరకు విలువ చేసే అత్యంత ఖరీదైన భూముల్లో సైతం పేదల కోసం ఇందిరమ్మ టవర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. పేదలను నగరానికి దూరంగా పంపకుండా, వారు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే అన్ని మౌలిక సదుపాయాలతో ఇళ్లు నిర్మించి ఇవ్వడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమన్నారు.
హైదరాబాద్ క్యూర్ పరిధిలోని 23 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఇందిరమ్మ టవర్ల నిర్మాణం చేపట్టామని, వచ్చే దీపావళి నాటికి నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని వెల్లడించారు.

పారదర్శకంగా లక్కీ డ్రా

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ, కుల, మత వివక్షకు తావులేకుండా పూర్తిగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. రాజేంద్రనగర్‌లో చిన్నారి చేతుల మీదుగా లక్కీ డ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనమన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే 2,21,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపామని చెప్పారు. మొదటి విడతలో ఇళ్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాబోయే రెండు, మూడు, నాలుగు విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

సంక్షేమ పథకాల అమలు

ఇందిరమ్మ ఇళ్లతో పాటు సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ద్వాక్రా మహిళలకు రూ.73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు, 4.50 లక్షల మందికి కొత్త ఆసరా పెన్షన్లు అందిస్తున్నామని వివరించారు. ఈ నెల 19వ తేదీ నుంచి ఆడబిడ్డలకు చీలకపచ్చ రంగు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభిస్తామని తెలిపారు.
రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వాల మాదిరిగా నగరానికి దూరంగా కాకుండా, విలువైన భూముల్లోనే పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, హౌసింగ్ బోర్డు ఎండీ గౌతమ్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బయాట్రిస్ ఆన్‌కు బెస్ట్ ఎండోక్రైనాలజిస్ట్ అవార్డు



హైదరాబాద్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) : నిమ్స్ ఆసుపత్రి ఎండోక్రైనాలజీ విభాగం అదనపు ప్రొఫెసర్ డాక్టర్ బయాట్రిస్ ఆన్ 2026 సంవత్సరపు బెస్ట్ ఎండోక్రైనాలజిస్ట్ అవార్డుకు ఎంపికయ్యారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఈ అవార్డును ప్రకటించినట్లు ఫోరం అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ తెలిపారు. 2016 నుంచి నిమ్స్‌లో సేవలందిస్తున్న ఆమె మధుమేహం, హార్మోన్ల వ్యాధుల చికిత్సలో విశేష కృషి చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారుల కోసం నిమ్స్‌లో ప్రత్యేక టైప్-1 డయాబెటిస్ క్లినిక్‌ను ప్రారంభించి, పేద కుటుంబాలకు సైతం ఆధునిక చికిత్స అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు.

20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం!

సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పిగ్లిపూర్‌లో అభివృద్ధి పనులు

మాటలకే పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధి చూపిస్తున్నాం.. సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్టు/ నవంబర్ 12 (ప్రజాజ్యోతి): గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. గ్రామంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ పిగ్లిపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఇందులో భాగంగా జక్కుల యాదమ్మ ఇంటి నుంచి కోట సత్తిరెడ్డి భూమి వరకు, అలాగే మహిదిమియా ఇంటి వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేశారు. సుమారు 20 ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని రహదారి సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

ఈ సందర్భంగా సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వీధికి మెరుగైన రహదారులు, ప్రతి కుటుంబానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ సంకల్పమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, మాటలకే పరిమితం కాకుండా అభివృద్ధిని చేతల్లో చూపిస్తామని స్పష్టం చేశారు.

హర్షం వ్యక్తం చేస్తున్న పిగ్లీపూర్ గ్రామస్తులు

ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న రహదారి సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పుట్టినరోజు వేడుకల్లో సేవా స్ఫూర్తి!

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

అంగన్‌వాడీ కేంద్రానికి రంగులు



చేవెళ్ల నవంబర్ 12(ప్రజా జ్యోతి): బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ పెద్దోళ్ల శ్రీనివాస్ తన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకున్నారు. గురువారం రామన్నగూడ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శ్రీనివాస్, విజయలక్ష్మి దంపతులతో కలిసి విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. విద్యార్థుల సంక్షేమానికి తనవంతు సహకారంగా వార్డులోని అంగన్‌వాడీ కేంద్రానికి సొంత ఖర్చులతో రంగులు వేయించారు. పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు; ఉపయోగపడే బ్యాగులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట రమణ, బీఆర్ఎస్ కౌన్సిలర్లు దూత మల్లేష్, డప్పు సువర్ణ చందు, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, మంగమ్మ మల్లేష్, మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి, నాయకులు నత్తి కృష్ణారెడ్డి, దండు సత్యం, గోపాల్, మోహన్, శ్రీశైలం, అనంత్ రెడ్డి, పెద్దోళ్ల నర్సింహులు, పెద్దోళ్ల విద్యాసాగర్, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కాలనీల సమగ్ర అభివృద్ధే లక్ష్యం ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం!

ఉప్పల్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, నవంబర్ 12, (ప్రజాజ్యోతి) ఉప్పల్ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ.43 లక్షల నిధులను మంజూరు చేశారు. ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ భవనం అదనపు మిగిలిన పనుల పూర్తి కోసం రూ.17 లక్షలు ఉప్పల్ ముదిరాజ్ సంఘం భవనం ఫ్లోరింగ్ లిఫ్ట్ పనుల కోసం-రూ.26 లక్షలు,
ప్రతి కాలనీ అభివృద్ధి చెందాలి, ప్రతి కుటుంబం సంక్షేమ ఫలాలు పొందాలి అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న నాయకుడు మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రజల అవసరాలకు అనుగుణం గా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యత కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఉప్పల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన





నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగనున్నాయి.ఈ కార్యక్రమం లో ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈగ అంజయ్య ముదిరాజ్ మహంకాళి కృష్ణ ముదిరాజ్ ఈగ ఈశ్వరయ్య ముదిరాజ్ ఈగ లక్ష్మణ్ ముదిరాజ్ , పిట్టల సాయిలు ముదిరాజ్ రాపాక నర్సింగ్ ముదిరాజ్ కంచె మీది రవీందర్ ముదిరాజ్ గంగాదేవి కరుణాకర్ ముదిరాజ్,
ఈగ బాబు ముదిరాజ్
కంచె మీది శీను ముదిరాజ్

మహంకాళి రాజు ముదిరాజ్
తలారి జహంగీర్ ముదిరాజ్
తలారి వినయ్ ముదిరాజ్
రంగుల శేఖర్ ముదిరాజ్
తలారి నవీన్ ముదిరాజ్
ఉప్పల్ సీనియర్ సిటిజన్స్
వెంకటయ్య గౌడ్,మేకల రామ్ రెడ్డి,శామీర్పేట యాదిరెడ్డి,సల్లా మల్ల రెడ్డి,లింగారెడ్డి,మనోహర్ పాపిరెడ్డి, ఎం కృష్ణయ్య,స్ నరసింహారెడ్డి, కే ఎల్లయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఆటోనగర్‌లో వ్యర్థాల పారబోతపై కఠిన చర్యలు తీసుకోవాలి

మంత్రి శ్రీధర్ బాబు

మధు యాష్ కి గౌడ్



ఎల్బీనగర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి) మన్సూరాబాద్ డివిజన్ ఆటోనగర్ డంపింగ్ యార్డ్ ప్రాంతంలో రసాయన, ఇతర వ్యర్థాలను అక్రమంగా పారబోసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ అధికారులను ఆదేశించారు. మన్సూరాబాద్ సౌత్ ఎండ్ పార్క్ కాలనీకి వచ్చిన వారిని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కలిసి వ్యర్థాల దుర్వాసన, డ్రైనేజీ నీటితో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. స్పందించిన నేతలు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, డీసీపీతో మాట్లాడి రాత్రివేళల్లో అక్రమ వ్యర్థాల పారబోతపై నిఘా పెంచాలని సూచించారు. గతంలో రోడ్ల పక్కన పేరుకుపోయిన వ్యర్థాలను అధికారులు తొలగించారని, ఆటోనగర్‌లో అసంపూర్తిగా ఉన్న ఎస్టీపీ నిర్మాణ పనులు కూడా త్వరలో పూర్తికానున్నాయని మధుయాష్కి గౌడ్ తెలిపారు.

భవానీ కాలనీలో రూ.8 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం

పనులకు శ్రీకారం చుట్టిన కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్

అన్ని వార్డుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాం

ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో మరిన్ని నిధుల సాధనకు ప్రయత్నం





బోయిన్ పల్లి, నవంబర్ 12.(ప్రజా జ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 8వ వార్డు బొల్లారం భవానీ కాలనీలో రూ.8 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత కొంతకాలంగా భవానీ కాలనీలో ఉన్న భూగర్భ డ్రైనేజీ పైపులైన్ దెబ్బతినడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల సమస్యను గుర్తించి, కంటోన్మెంట్ బోర్డు ద్వారా రూ.8 లక్షల నిధులు మంజూరు చేయించి నూతన పైపులైన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు.కంటోన్మెంట్ పరిధిలోని అన్ని వార్డుల్లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. రానున్న రోజుల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ సహకారంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు మరిన్ని నిధులు కేటాయించేలా కృషి చేస్తూ, కంటోన్మెంట్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ధనంజయ్ చారి, నర్సింగ్ రావు, శ్రీకాంత్, కిరణ్ కుమార్, నరేష్ కుమార్ తదితరులతో పాటు భవానీ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చెరువుల అభివృద్ధి -- పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి జగదీశ్వర్ గౌడ్






శేరిలింగంపల్లి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): ప్రజల సంక్షేమం మనందరి బాధ్యతగా తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఘనంగా తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవం..చెరువుల పరిరక్షణ,అభివృద్ధి,పునరుజ్జీవనమే భావితరాలకు మనం అందించే విలువైన సంపద అని,ప్రకృతి వనరులను కాపాడుకుంటూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి,ప్రముఖ సినీ నటుడు,అక్కినేని నాగార్జున,శాసనసభ్యులు అరెకపూడి గాంధీ, పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి,అనిల్ కుమార్ యాదవ్ శాసనమండలి సభ్యులు ప్రభుత్వం విప్ పట్నం మహేందర్ రెడ్డి,ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్,మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, శాసనసభ్యులు మల్లారెడ్డి రంగారెడ్డి, నవీన్ యాదవ్, అనిల్ కుమార్ రెడ్డి,తోటా లక్ష్మి కాంత్ రావు,శాసనమండలి సభ్యులు అద్దంకి దయాకర్, ఛైర్మన్లు, హైడ్రా కమీషనర్ రంగనాథ్, సిఎంసి కమీషనర్ జి సృజన,మాజీ కార్పొరేటర్లు,స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.

ఫామ్‌హౌస్ నుంచి యువతి అదృశ్యం

ముడిమ్యాల శివారులో ఘటన

యువతి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు

చేవెళ్ల నవంబరు12(ప్రజా జ్యోతి): ముడిమ్యాల గ్రామ శివారులోని ఓ ఫామ్‌హౌస్ నుంచి 22 ఏళ్ల యువతి అదృశ్యమైంది. ఈ ఘటనపై యువతి తల్లి అర్నియా సల్మాని గురువారం చేవెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. సైఖా కెహ్రోబా సల్మాని ఈ నెల 12న తెల్లవారుజామున ఇంటి నుంచి కనిపించకుండా వెళ్లిపోయింది. ఉదయం 5 గంటలకు నిద్రలేచి చూడగా కుమార్తె కనిపించలేదని, చివరిసారిగా రాత్రి 2 గంటలకు ఇంట్లో చూశానని తల్లి ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ వద్ద పనిచేసే ఎం.డి. సర్ఫరాజ్ అనే వ్యక్తి రెండు రోజుల క్రితం స్వగ్రామానికి వెళ్తున్నానని చెప్పి వెళ్లాడని, తిరిగి రాకపోవడంతో అతడిపై అనుమానం ఉందని తెలిపారు. అదృశ్యమైన యువతి ఎత్తు సుమారు 5 అడుగుల 1 అంగుళం. తెల్లని ఛాయ కలిగి ఉంటుందని, హిందీ, ఇంగ్లిష్ భాషలు మాట్లాడగలదని వివరించారు. ఇంటి నుంచి వెళ్లే సమయంలో బూడిద రంగు బురఖా, క్రీమ్ రంగు చిన్న హ్యాండ్‌బ్యాగ్ తీసుకెళ్లి ఉండవచ్చని పేర్కొన్నారు. ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని తెలిపారు. బంధువులు, స్నేహితుల వద్ద విచారించినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి యువతి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు.



అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం

కార్తీకమాస వేడుకల్లో భక్తుల కోలాహలం

ముఖ్య అతిథులుగా హాజరైన జంపన ప్రతాప్, విద్యావతి దంపతులు

శివనామస్మరణతో మార్మోగిన గాయత్రీ గార్డెన్స్





బోయిన్‌పల్లి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): హిందూ సంప్రదాయంలో కార్తీకమాసానికి అత్యంత విశిష్టమైన స్థానం ఉంది. ఈ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని పూలకంటి సాయికుమార్, ఉమాదేవి దంపతుల ఆధ్వర్యంలో గురువారం బోయిన్‌పల్లిలోని గాయత్రీ గార్డెన్స్‌లో శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివపార్వతులతో పాటు గణపతి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలను వేదపండితులు సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల మంగళధ్వనులు, మంగళవాయిద్యాలు, భక్తుల హరినామస్మరణ మధ్య పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం కన్నులపండువగా జరిగింది. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గాయత్రీ గార్డెన్స్ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, విద్యావతి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. దైవచింతనతో ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెంపొందుతుందని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా యువతలో సనాతన ధర్మం, హిందూ సంప్రదాయాల పట్ల అవగాహన, భక్తిభావం పెరుగుతాయని పేర్కొన్నారు. శివపార్వతులను ఆరాధించడం వల్ల అశేష పుణ్యఫలాలు లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. ఇంతటి పవిత్రమైన కార్యక్రమాన్ని నిర్వహించిన పూలకంటి సాయికుమార్, ఉమాదేవి దంపతులను అభినందించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి తాంబూలాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రావు, మల్లికార్జున్, అమరనాథ్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యం.. సంక్షేమమే ధ్యేయం!

ఎమ్మెల్యే కాలే యాదయ్య

రూ.30 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభం

కౌన్సిలర్ సొంత ఖర్చులతో అంబులెన్స్ ఏర్పాటు

లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ









చేవెళ్ల నవంబర్12 (ప్రజా జ్యోతి): ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వార్డుల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు కందవాడలో గురువారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. రూ.30 లక్షల ప్రభుత్వ నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే కాలే యాదయ్య మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి కౌన్సిలర్ సోలిపురం సుచరిత బల్వంత్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అదే విధంగా కౌన్సిలర్ సుచరిత బల్వంత్ రెడ్డి తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రహదారి సౌకర్యాల మెరుగుదలతో ప్రజల రాకపోకలు సులభతరమవుతాయని, అత్యవసర సమయాల్లో అంబులెన్స్ సేవలు ఎంతో కీలకమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సొంత ఖర్చులతో అంబులెన్స్ ఏర్పాటు చేసిన కౌన్సిలర్ సుచరిత బల్వంత్ రెడ్డిని అభినందించారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందుతాయని పేర్కొన్నారు. అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కౌన్సిలర్ మాట్లాడుతూ... కందవాడ నుంచి తోల్కట్ట వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, మంగమ్మ మల్లేష్, కళ్యాణి యాదగిరి, తాళ్లపల్లి నర్సింలు, పైండ్ల మధుసూదన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు చాన్ పాషా, ఫరీన్ ఖదీర్ పాషా, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, మైనార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అజీజ్, ఉపాధ్యక్షులు షరీఫ్ ఖాన్, నజీముద్దీన్, మాజీ సర్పంచులు అరుంధతి సాయి రెడ్డి, పడాల ప్రభాకర్, మధుసూదన్ గుప్తా, మోహన్ రెడ్డి, జాంగిర్, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గని, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, పాండు యాదవ్, బండ కన్నా, సంజీవ, జేమ్స్, విజయ్, నవీన్, అత్తెలి రవీందర్ రెడ్డి, నర్సింలు, మున్సిపల్ అధికార ప్రతినిధి కరికే మల్లేష్, వార్డు ప్రజలు,వార్డు సిబ్బంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండోసారి తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కర్నాల శైలజ నియామకం

హైదరాబాద్ । నవంబర్ 12, 2026

తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా రెండోసారి నియమితులైన సందర్భంగా, ఈరోజు నియామక ఉత్తర్వులు అందుకోవడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని కర్నాల శైలజ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మరోసారి రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి అల్కా లాంబా గారికి, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ శ్రీ మధు యాష్కీ గౌడ్ గారికి, మహిళా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీమతి కమలాక్షి గారికి, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, బి. మహేష్ గారికి, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కర్నాల శైలజ మాట్లాడుతూ...

"రెండోసారి రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా అవకాశం కల్పించడం నాకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఈ బాధ్యతను ఒక పదవిగా కాకుండా మహిళల హక్కుల కోసం, మహిళా సాధికారత కోసం పనిచేసే ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, మహిళా కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తాను. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ, పార్టీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను.



నాకు ఈ అవకాశం కల్పించిన జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. మహిళా కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా, మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతానని కర్నాల శైలజ స్పష్టం చేశారు.

కర్నాల శైలజ తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలి!

విజయ డైరీ పార్లర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య





చేవెళ్ల నవంబర్12 (ప్రజా జ్యోతి): స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వతహాగా వ్యాపారాలు ప్రారంభించి ఉపాధి పొందాలని అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ప్రభాకర్ రెడ్డి, కళావతి దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన విజయ డైరీ పార్లర్‌ను గురువారం ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వయం ఉపాధి ద్వారా వ్యక్తిగతంగా ఆర్థికాభివృద్ధి సాధించడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందన్నారు. నూతనంగా ప్రారంభించిన విజయ డైరీ పార్లర్ ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులను అందిస్తూ వ్యాపారంలో మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు ప్రభాకర్ రెడ్డి, కళావతి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, కళ్యాణి యాదగిరి, సుచరిత బలవంత్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, కమ్మెట మాజీ సర్పంచ్ పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, శశిధర్ గౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, కుటుంబ సభ్యులు అచుత్ రెడ్డి హర్షిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కౌకూర్ కింది బస్తీ అభివృద్ధికి మహర్దశ.. రూ.90 లక్షలతో డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు ప్రారంభం

అల్వాల్ నవంబర్ 12(ప్రజా జ్యోతి)



మల్కాజిగిరి నియోజకవర్గం కౌకూర్‌లోని కింది బస్తీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి ముందడుగు పడింది. కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ నిరంతర కృషి, అధికారులతో జరిపిన సంప్రదింపులు, సమస్యల పరిష్కారానికి చేసిన పట్టుదలతో రూ.90 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మైనంపల్లి హనుమంతరావు నాయకత్వం, సహకారంతో కింది బస్తీలో 1000 ఎంఎం వ్యాసం కలిగిన స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వర్షాకాలంలో వరద నీరు నిలిచిపోవడం, రాకపోకలకు ఇబ్బందులు ఎదురవడం వంటి సమస్యలకు ఈ పనులతో పరిష్కారం లభించనుంది. స్థానిక ప్రజల ఇబ్బందులను గుర్తించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిధుల మంజూరు నుంచి పనుల ప్రారంభం వరకు తుడిమెళ్ల మల్లికార్జున్ చేసిన నిరంతర ప్రయత్నాలు ఫలించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే కౌకూర్ కింది బస్తీకి మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

చీకటిని తరిమి.. వెలుగులు నింపిన విద్యుత్ సిబ్బంది!

తుఫాన్ వేళ వారం రోజుల పాటు అవిశ్రాంత సేవలు

విద్యుత్ ఉద్యోగులను సన్మానించిన అత్తెల్లి అనంత్ రెడ్డి





చేవెళ్ల నవంబర్ 12(ప్రజా జ్యోతి): అర్నబ్ తుఫాన్ సమయంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అహర్నిశలు శ్రమించిన విద్యుత్ శాఖ సిబ్బందికి చేవెళ్లలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన తుఫాన్ ప్రభావంతో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా విద్యుత్ సేవలను పునరుద్ధరించేందుకు చేవెళ్లకు చెందిన సబ్ ఇంజనీర్లు ఆర్. ప్రశాంత్, ఎస్.కె. నిజాముద్దీన్‌తో పాటు ఇతర సిబ్బంది వారం రోజులపాటు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోనే ఉంటూ రాత్రింబవళ్లు శ్రమించారు. విద్యుత్ శాఖకు చెందిన సమస్యలను పరిష్కరిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించి తిరిగి వచ్చిన సిబ్బందిని చేవెళ్ల విద్యుత్ కార్యాలయంలో డీఏడీ సాయినాథ్, బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, ఏఈ రాజేందర్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డీఏడీ సాయినాథ్ మాట్లాడుతూ.. విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందించేందుకు సిబ్బంది చేసిన కృషి అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో చూపిన అంకితభావం, సేవా స్ఫూర్తి ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరన్న, అశోక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ ఢీకొని ఓ వ్యక్తి మృతి



శేరిలింగంపల్లి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): గురువారం 12.11.2026 మధ్యాహ్నం సుమారు 02:00 గంటల సమయంలో ఏ.రాజ్‌కుమార్ 40 సం.లు తన హోండా యాక్టివా టి ఎస్15 ఎఫ్ పి 0112 వాహనంపై గచ్చిబౌలి నుండి పటాన్‌చెరు వైపు వెళ్తున్న క్రమంలో, నల్లగండ్ల ఫ్లైఓవర్ సిగ్నల్ వద్ద పక్క నుండి టిఎస్ 08 యుఏ 8274 నంబర్ గల వాటర్ ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యం గ నడిపి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజ్‌కుమార్ అనే వ్యక్తి గాయపడ్డారు ఆసుపత్రి కి తీసుకుపోయే సరికి మృతి చెందడం జరిగింది. రాజ్ కుమార్ అనే వ్యక్తికి ఇద్దరు కుమారులు ఒక్కరు 9 సంవత్సరాలు, ఇంకొకరు 5 సంవత్సరాలు ఈయన సాఫ్ట్వేర్ ఇంజనీరుగా తెలిసింది. చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

శంషాబాద్ లో సినీ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ కారుకు ప్రమాదం

తృటిలో తప్పిన పెను ప్రమాదం, ధ్వంసమైన కారు

కారులో ఉన్న ముగ్గురికి స్వల్ప గాయాలు





రాజేంద్రనగర్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి)
ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ ప్రయాణిస్తున్న కారుకు రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆయన సహా ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. మహేశ్వరం మండలం గొల్లూరు సమీపంలో షూటింగ్ ముగించుకుని శేఖర్ మాస్టర్, కోట మధుసూదన్, అతని కుమారుడు శ్రీకర్ బాబు కలిసి ఇన్నోవా క్రిస్టా (టూ09 ఖీ+ 3348) కారులో గురువారం తెల్లవారుజామున 5:20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరారు. కారు శంషాబాద్ మండలం పెద్దషాపూర్ తాండ వద్ద ఉన్న గొల్లూరు చౌరస్తా-1 రోడ్డు వద్దకు రాగానే పాలమాకుల వైపు నుండి కూరగాయల లోడ్‌తో వస్తున్న బొలెరో వాహనం (ఖూ28 ూజ 3263) వెనుక నుండి బలంగా ఢీకొట్టి కారుపై పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. కారులో ఉన్న శేఖర్ మాస్టర్, కోట మధుసూదన్, శ్రీకర్ బాబులకు స్వల్ప గాయాలయ్యాయి. అనంతరం ముగ్గురు మరో కారులో హైదరాబాద్‌లోని ఇంటికి బయలుదేరారు. సమాచారం అందుకున్న పెద్ద షాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన బొలెరో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పెద్ద షాపూర్ సీఐ సురేందర్ రెడ్డి తెలిపారు.

వెనుక నుంచి బైక్ ఢీ.. లెక్చరర్‌కు తీవ్ర గాయం!

మార్కెట్ యార్డు వద్ద రోడ్డు ప్రమాదం

చేవెళ్ల నవంబర్12(ప్రజా జ్యోతి): చేవెళ్ల మార్కెట్ యార్డు సమీపంలో గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వెనుక నుంచి వేగంగా వచ్చిన మోటార్ సైకిల్ స్కూటీని ఢీకొట్టడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల హిందీ అధ్యాపకుడు కట్ట విష్ణువర్ధన్‌రెడ్డి (42) తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. విష్ణువర్ధన్‌రెడ్డి కాళిమందిర్ నుంచి చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తన స్కూటీపై వెళ్తున్నారు. ఉదయం 9.35 గంటల సమయంలో మార్కెట్ యార్డు సమీపానికి చేరుకోగానే వెనుక నుంచి వేగంగా, అజాగ్రత్తగా వచ్చిన ఏపీ ఈఎఫ్ 1914 నంబరు గల బైక్ ఆయన స్కూటీని ఢీకొట్టింది. దీంతో స్కూటీ అదుపుతప్పి రోడ్డుపై పడిపోయారు. ఈ ఘటనలో కుడికాలు మోకాలి కింది భాగంలో తీవ్ర గాయమై రక్తస్రావమైంది. బైక్ నడిపిన వ్యక్తిని షాబాద్ గ్రామానికి చెందిన గడ్డం వెంకటేశ్‌గా గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఉప్పల్‌లో వివాహిత మహిళ అదృశ్యం

భార్య కనిపించడం లేదంటూ పోలీసులను ఆశ్రయించిన భర్త



ఉప్పల్, నవంబర్ 12, (ప్రజాజ్యోతి): ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్కానగర్‌లో వివాహిత మహిళ అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిల్కానగర్‌లోని శివాలయం సమీపంలో నివాసం ఉంటున్న రోహిత్ (32) ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. సుమారు మూడు సంవత్సరాల క్రితం మీనా (30)ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరిద్దరూ హైదరాబాద్‌లో కలిసి నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో నవంబర్ 11వ తేదీ ఉదయం 8 గంటల సమయంలో మీనా ఇంట్లో ఉండి ఉద్యోగానికి వెళ్లేందుకు సిద్ధమవుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇంటి యజమాని ఫోన్ చేసి మీనా తన దుస్తులు సర్దుకుని ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు రోహిత్‌కు సమాచారం ఇచ్చాడు. సాయంత్రం 7 గంటలకు ఇంటికి చేరుకున్న రోహిత్ భార్య కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యాడు. అదే సమయంలో తన మొబైల్ ఫోన్‌ను కూడా భార్య తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆమె ఫోన్ నంబర్లకు పలుమార్లు కాల్ చేసినప్పటికీ స్పందన రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో, స్నేహితులు, బంధువులు, తెలిసిన వారి వద్ద విచారించినా ఆచూకీ లభించలేదు.దీంతో నవంబర్ 12వ తేదీ మధ్యాహ్నం 1:45 గంటలకు ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, తన భార్య ఆచూకీ కనుగొని తమకు అప్పగించాలని పోలీసులను కోరాడు.

ఈ సర్వేను సమర్థవంతంగా సమగ్రంగా నిర్వహించాలి

ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి

ముందస్తుగా సర్వే ప్రక్రియలో రైతులకు తెలపాలి

సర్వే నిర్వాహణలో పొరపాట్లకు తావు ఇవ్వవద్దు



యాచారం, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): రీ సర్వే సమర్థవంతంగా జరిగేలా అధికారులు అంతా బాధ్యత వహించాలని ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ అధికారుల్ని ఆదేశించారు. మండల పరిధిలోని కేసీ తండా గ్రామపంచాయతీ లో మంతన్ గౌడ్ ప్రభుత్వ భూముల రీ సర్వే పనులను ఆర్డీవో అధికారులతో కలిసి పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియను ముందస్తుగానే రైతులందరికీ తెలియజేయాలని అధికారులని ఆదేశించారు. సర్వే కొనసాగుతున్న సమయంలోనే క్షేత్రస్థాయిలో విస్తీర్ణంలో ఎదురవుతున్న వ్యత్యాసాలను, హెచ్చుతగ్గులను అక్కడికక్కడే పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. సర్వే నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా సర్వే సమగ్రంగా సజావుగా పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. సర్వేలో సర్పంచ్ రమేష్ నాయక్, తహసిల్దార్ అయ్యప్ప, జిపిఓ, ఆర్ఐ, పలువురు నాయకులు రైతులు రీ సర్వేలో ఉన్నారు.

అల్వాల్‌లో సత్యనారాయణ స్వామి వ్రతానికి హాజరైన కల్వకుంట్ల కవిత



అల్వాల్ నవంబర్ 12(ప్రజా జ్యోతి) అల్వాల్‌లోని స్థానిక ఉద్యమ నాయకుడు గొట్టిముక్కుల జ్యోతి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో బుధవారం నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.పూజా కార్యక్రమం అనంతరం ఇంటి సభ్యులు, స్థానికులతో కవిత ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా అక్కడి వాతావరణం ఆధ్యాత్మిక సందడితో నెలకొంది. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ పగ్గాలు మళ్లీ జ్యోతి భీమ్ భరత్ కే

రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా మరోసారి నియామకం

గాంధీభవన్‌లో నియామకపత్రం అందజేత

మహిళా సాధికారతకు, పార్టీ పటిష్టతకు కృషి చేస్తా





చేవెళ్ల నవంబర్12(ప్రజా జ్యోతి): రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా జ్యోతి భీంభరత్ పామేన మరోసారి నియమితులయ్యారు. గురువారం గాంధీభవన్‌లో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లాంబా, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆమెకు నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకం ఉంచి మరోసారి జిల్లా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, ఐటీ శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లాంబా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షురాలిగా గతంలో మహిళా సాధికారత, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేశానని పేర్కొన్నారు. మరోసారి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ జిల్లాలో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తానని, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

సుస్థిర వ్యవసాయంతో నాణ్యత ఆదాయం పెంపు

వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు

ఖేత్ బచావో అభియాన్ పై రైతులకు అవగాహన

సమతుల్య ఎరువులు పురుగుమందులతో తక్కువ సాగు ఖర్చు

కృషివిజ్ఞాన కేంద్రం, ఐసిఏఆర్ - క్రీడా ఆధ్వర్యంలో అవగాహన



యాచారం, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): సుస్థిర వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో కూడిన వ్యవసాయ పద్ధతులను అవలంబించడం వల్ల పంట దిగుబడులు, నాణ్యత పెంచుకోవడంతోపాటు రైతుల ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం, ఐసిఏఆర్ - క్రీడా ఆధ్వర్యంలో మంతన్ గౌడ్ లో ఖేత్ బచావో అభియాన్ పై రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు అవగాహన కల్పించారు. భూసార పరిరక్షణ, నేల ఆరోగ్య సంరక్షణ సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతయే ఖేత్ బచావో అభియాన్ ముఖ్య లక్ష్యాలు అన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు అవసరానికి అనుగుణంగా, సమతుల్యంగా వినియోగించడం ద్వారా సాగు ఖర్చును తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని చెప్పారు. మహిళా రైతులతో ముఖాముఖి నిర్వహించగా శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారుల దృష్టికితీసుకురాగా సందేహాలను నివృత్తి చేసి తగిన సాంకేతిక సూచనలు, పరిష్కార మార్గాలను తెలిపారు. ప్రజాప్రతినిధులు, శాస్త్రవేత్తలు డా.జి. శ్రీకృష్ణ, డా.డి. సుధీర్, ఏవో రవినాథ్, ఏఈఓలు, ప్రగతిశీల రైతులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

బొల్లారం అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్ష



బోయిన్ పల్లి, నవంబర్ 12.(ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బొల్లారంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మాలధారణ చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.అయ్యప్ప స్వామి దీక్షలో భాగంగా పాటించే నియమ నిష్ఠలు, క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. భక్తి, సేవాభావం, నియమబద్ధమైన జీవన విధానం ద్వారా సమాజానికి మంచి సందేశం అందించవచ్చని అన్నారు.

యాప్రాల్ వార్డులో అభివృద్ధికి కొత్త ఊపు.. ఏడు పనులకు రూ.3.07 కోట్లతో ప్రతిపాదనలు



అల్వాల్ నవంబర్ 12(ప్రజా జ్యోతి) మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యాప్రాల్ వార్డు నంబర్ 189లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.3.07 కోట్ల అంచనా వ్యయంతో ఏడు ప్రధాన పనులకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఆయా కాలనీల్లో రహదారుల అభివృద్ధి, భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం, పార్కు అభివృద్ధి వంటి పనులు చేపట్టేందుకు అధికారులు అంచనాలు రూపొందించారు.ఈ ప్రతిపాదనల్లో భాగంగా యాప్రాల్ దేవి కళ్యాణ్ ఎస్టేట్‌లో రూ.63.50 లక్షలు, శైలజ గార్డెన్‌లో రూ.44.50 లక్షలు, రాక్ గార్డెన్‌లో రూ.62 లక్షలు, సాయికృష్ణ ఎన్‌క్లేవ్ ఫేజ్-1లో రూ.33 లక్షలు, అండాల్ హోమ్స్‌లో రూ.16 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. అదేవిధంగా కౌకూర్‌లోని మల్లారెడ్డి ఎక్స్‌టెన్షన్ కాలనీ (పద్మావతి కాలనీ)లో రూ.44 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. యాప్రాల్‌లోని జీకే హ్యాబిటాట్ సమీపంలో పెద్దోస్-2 పార్కు అభివృద్ధికి ఎంజీఎఫ్/గ్రీన్ ఫండ్స్ కింద మరో రూ.44 లక్షలు కేటాయించాలని ప్రతిపాదించారు.ఈ పనులు కార్యరూపం దాల్చితే ఆయా కాలనీల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పార్కు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు దోహదపడనున్నాయి. ముఖ్యంగా చాలా కాలంగా అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న కాలనీల ప్రజలకు ఈ ప్రతిపాదనలు ఊరటనివ్వనున్నాయి.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భండారి లక్ష్మణ్ యాదవ్‌తో పాటు మధుసూదన్ రెడ్డి, చిన్నం శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, తిరుపతిరావు, వీణ, సతీష్, నరేష్, సురేష్, మహేష్ యాదవ్, మధు, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.యాప్రాల్, కౌకూర్ పరిసర కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ ప్రతిపాదనలు కీలక ముందడుగుగా నిలవనున్నాయి.

పేద కుటుంబానికి సీఎం సహాయనిధి అండ

రూపమతికి రూ.34,500 సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో ఆర్థిక సాయం

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్



బోయిన్ పల్లి, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకున్న నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలిచింది. తిరుమలగిరికి చెందిన టి. రూపమతికి శస్త్రచికిత్స ఖర్చుల నిమిత్తం రూ.34,500 మంజూరయ్యాయి.మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో మంజూరైన ఈ సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయాన్ని లబ్ధిదారు రూపమతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ పాల్గొన్నారు.ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలవాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి, సహకరించిన నాయకులకు రూపమతి కృతజ్ఞతలు తెలిపారు.

చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో హషీష్ ఆయిల్ పట్టివేత

1.5 కిలోల హషీష్ ఆయిల్ స్వాధీనం.. విలువ రూ.18 లక్షలు

ఎస్ఓటీ ఉప్పల్, చర్లపల్లి పోలీసుల సంయుక్త ఆపరేషన్‌ల

ఒకరి అరెస్ట్.. మరో నిందితుడు పరారీ





హైదరాబాద్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి): మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై మల్కాజిగిరి పోలీసులు చేపట్టిన ప్రత్యేక చర్యల్లో భాగంగా చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద భారీగా హషీష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఓటీ ఉప్పల్ జోన్ బృందం, చర్లపల్లి పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 1.5 కిలోల హషీష్ ఆయిల్‌తో పాటు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, ఒక నిందితుడిని అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న హషీష్ ఆయిల్ విలువ సుమారు రూ.18 లక్షలుగా పోలీసులు అంచనా వేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు నవంబర్ 12, 2026న ఉదయం సుమారు 10.40 గంటల సమయంలో చర్లపల్లి రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్ నంబర్ 1 ఉత్తరం వైపు పార్కింగ్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా ఉన్న నాగులపల్లి సురేష్ కుమార్ (38)ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న బ్యాక్‌ప్యాక్‌ను తనిఖీ చేయగా సుమారు 1.5 కిలోల హషీష్ ఆయిల్ లభ్యమైంది. దీంతో హషీష్ ఆయిల్‌తో పాటు ఒక మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల వివరాలు:

నాగులపల్లి సురేష్ కుమార్ (38) -- విశాఖపట్నంలోని బీపీసీఎల్‌లో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడిని అరెస్ట్ చేశారు.సుబ్బారావు -- విశాఖపట్నం జిల్లా చింతపల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తి. హషీష్ ఆయిల్ సరఫరాదారుగా వ్యవహరిస్తూ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.

రవాణా వెనుక అసలు కథనం:

విశాఖపట్నంలోని చింతపల్లికి చెందిన సుబ్బారావు సుమారు రెండు నెలల క్రితం సురేష్ కుమార్‌కు పరిచయమయ్యాడు. ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని హషీష్ ఆయిల్ అక్రమ రవాణా, సరఫరా చేయడానికి సురేష్ కుమార్‌ను ప్రలోభపెట్టాడు. ఈ అక్రమ రవాణాకు అంగీకరించిన సురేష్ కుమార్‌కు రూ.1 లక్ష కమీషన్‌తో పాటు ప్రయాణ ఖర్చుల నిమిత్తం రూ.1,500 ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు.

ఈ క్రమంలో నవంబర్ 10న చింతపల్లిలో సురేష్ కుమార్‌కు సుమారు 1.5 కిలోల హషీష్ ఆయిల్‌ను అందజేసి, దానిని బ్యాక్‌ప్యాక్‌లో దాచిపెట్టి హైదరాబాద్‌కు తరలించాలని సుబ్బారావు సూచించాడు. నవంబర్ 11న సురేష్ కుమార్ వివిధ మార్గాల ద్వారా హైదరాబాద్‌కు చేరుకుని, చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద సరుకు తీసుకెళ్లేందుకు వచ్చే వ్యక్తి కోసం వేచి ఉన్న సమయంలో పోలీసులకు పట్టుబడ్డాడు.

ఈ కేసులో పరారీలో ఉన్న సుబ్బారావును పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. హషీష్ ఆయిల్ ఎక్కడి నుంచి సేకరించారు? ఈ అక్రమ రవాణా వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారు? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి:

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్కాజిగిరి పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు లేదా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఆపరేషన్:

మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఉప్పల్ జోన్ డీసీపీ కె. సురేష్ కుమార్, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో ఎస్ఓటీ డీసీపీ కె. మనోహర్, ఉప్పల్ డివిజన్ ఏసీపీ వై. వెంకట్ రెడ్డి, చర్లపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. సుధాకర్, ఎస్ఓటీ ఉప్పల్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎన్. వసంత్ కుమార్ వారి సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. కేసు వివరాలు: చర్లపల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 332/2026, ఎన్ డి పి ఎస్ చట్టం 1985లోని సెక్షన్లు 8(సి), 20(బి)(అఅ)(సి), 27(ఎ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ఘనంగా ముగిసిన యతీంద్ర సప్తతి

కోదండ రాముడికి ఏకోత్తర సహస్ర (1001) కలశాభిషేకంతో ముగిసిన యతీంద్ర సప్తతి

ప్రపంచవ్యాప్తంగా వేలాది గ్రామాలు, ఆలయాలు, గృహాలకు వెళ్లి వచ్చిన కలశాలనే అభిషేకం





రాజేంద్రనగర్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) చిన్న జీయర్ స్వామి వారి 70వ తిరునక్షత్ర (జన్మదిన) మహోత్సవాలు 'యతీంద్ర సప్తతి' ఐదు రోజుల వేడుకలు,రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో కోదండ రాముడికి 1001 కలశాలతో నిర్వహించిన అభిషేకంతో నేడు ఘనంగా ముగిశాయి.

ప్రపంచమంతా గడిపిన కలశాలు

అభిషేకానికి వినియోగించిన 1001 కలశాలలు ఇంతకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లోని వేలాది గ్రామాలు, ఆలయాలు, గృహాలు, ఇతర భారత రాష్ట్రాలలో ఎంపిక చేసిన నగరాలకు వెళ్లాయి. అక్కడ జరిగిన ప్రార్థనలలో కోట్లాది మంది భక్తులు తాకి, శ్రీరాముడిపై తమ ప్రేమను వాటితో పాటు పంపారు. ఈ కలశాలలు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్, సౌదీ అరేబియాలోని ప్రధాన నగరాలకు, చివరకు పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌కు కూడా ప్రార్థనల కోసం వెళ్లాయి. చివరి రోజు వేడుకలకు వేలాది మంది భక్తులు హాజరయ్యారు, సుదీర్ఘంగా సాగిన అభిషేకం ఆసాంతం వీక్షించారు.

ఇంటి దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

4.4 తులాల బంగారం, 25 తులాల వెండి, సెల్‌ఫోన్ స్వాధీనం



బోడుప్పల్ ప్రజా జ్యోతి ప్రతినిధి: బోడుప్పల్ లోని ఎస్‌బీఆర్ కాలనీలో జరిగిన ఇంటి దొంగతనం కేసును మేడిపల్లి పోలీసులు ఛేదించారు. ఈ కేసులో మాలోతు ప్రశాంత్ (25) అనే యువకుడిని అరెస్టు చేసి, అతడి నుంచి చోరీకి గురైన బంగారం, వెండి, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌బీఆర్ కాలనీలో నివాసముంటున్న రవీంద్ర చారి ఇంట్లో ఈ నెల 8న దొంగతనం జరిగింది. ఇంట్లోని బంగారు, వెండి ఆభరణాలతో పాటు సెల్‌ఫోన్ చోరీకి గురయ్యాయి. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి 4.4 తులాల బంగారం, 25 తులాల వెండి, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రశాంత్‌పై గతంలోనూ ఇల్లెందు పోలీస్ స్టేషన్ పరిధిలో 2023లో ఓ కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. కేసును త్వరగా ఛేదించిన డీఎస్ఐ బోలిశెట్టి శ్రీను, హెచ్‌సీ రాము, పీసీలు మహిపాల్, హరిబాబులను మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ జలంధర్ రెడ్డి అభినందించారు.

యెన్కెపల్లి శివ సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు అల్పాహారం.. మహాపుణ్యం

స్వాములకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాం.. వడ్డే శ్రీనివాస్



మొయినాబాద్ : నవంబర్ 12 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలోని శివ సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు అల్పాహారం పంపిణీ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే శ్రీనివాస్ అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేసి స్వయంగా అందించారు. శివ సన్నిధానం గురుస్వామి కుమ్మరి కృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది.

ఈ సందర్భంగా వడ్డే శ్రీనివాస్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అల్పాహారం అందించడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. స్వాములకు సేవ చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అయ్యప్ప స్వాములు మండల దీక్ష చేపట్టి నియమనిష్ఠలతో స్వామివారి సేవలో ఉంటారని, అటువంటి భక్తులకు అల్పాహారం అందించడం ద్వారా ఎంతో ఆధ్యాత్మిక సంతృప్తి కలుగుతుందని పేర్కొన్నారు. అన్నదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పదని, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం మానవతా ధర్మమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు చేతనైన విధంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అయ్యప్ప స్వాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా శివ సన్నిధానం గురుస్వామి కుమ్మరి కృష్ణ మాట్లాడుతూ భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అయ్యప్ప స్వాములకు సేవ చేయడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు,

17వ వార్షిక సదర్ సమ్మేళన మహోత్సవానికి ఘనంగా ఆహ్వానం!

సదర్ కమిటీ చైర్మన్, అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు జే.కే. శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో,

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం -- జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్



కుత్బుల్లాపూర్ 12(ప్రజా జ్యోతి) జగద్గిరిగుట్టలో నిర్వహించనున్న 17వ వార్షిక సదర్ సమ్మేళన మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు ఈటల రాజేందర్ సదర్ కమిటీ తరపున మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్, మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి , సదర్ కమిటీ సభ్యులు ఆర్థిక్ యాదవ్, సింహం యాదవ్, గండి రాజు యాదవ్, ఆంజనేయులు యాదవ్, నాగరాజు యాదవ్, గొల్ల పాండు యాదవ్, కుర్మయ్య యాదవ్, పండరి యాదవ్, మోటే కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో రసవత్తరంగా సర్వసభ్య సమావేశం

ఎంఈఓను నిలదీసిన సర్పంచ్ లు.. సమావేశంలో వేడి వేడి చర్చ

కస్తూర్బాలో బాలికల రక్షణలో నిర్లక్ష్య వైఖరిపై సర్పంచ్ల అగ్రహారం



తలకొండపల్లి,నవంబర్ 12 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతారామమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు.సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు,వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలో గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరుపై సమీక్షించారు.ఈ సమావేశంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,గ్రామాల్లో ఉన్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా తాగునీటి సమస్య,రోడ్లు,వీధి దీపాలు,డ్రైనేజీ,పారిశుధ్యం,ఉపాధి హామీ పనులు,పెన్షన్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,పాఠశాలల్లో మౌలిక వసతులు,అంగన్ వాడీ కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సౌకర్యాల వంటి అంశాలపై సభ్యులు తమ గ్రామాల సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు.

ఎంఈఓపై మ....సర్పంచ్ ల ఫుర్ ఫుర్

సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పై సర్పంచ్ లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాలలకు వచ్చిన నిధుల వివరాలు వెల్లడించడం లేదని,ఏ పాఠశాలకు ఎంత నిధులు వచ్చాయి,ఏ పనులకు ఖర్చు చేశారో లెక్కలు చెప్పడం లేదని సర్పంచ్ లు ఆరోపించారు.గ్రామ సభల్లో సర్పంచ్ లను సంప్రదించకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారని,పాఠశాలల మరమ్మతు పనులు,మౌలిక వసతుల కల్పనలో పారదర్శకత లేదని మండిపడ్డారు.వెంటనే నిధుల వివరాలు బహిర్గతం చేయాలని,ప్రతి పాఠశాల వారీగా ఖర్చుల వివరాలు తమకు అందజేయాలని డిమాండ్ చేశారు.ఇకపై పాఠశాలలకు సంబంధించిన ఏ పనైనా సర్పంచ్ లకు తెలియజేసి,వారి సమక్షంలోనే చేపట్టాలని సూచించారు.దీనిపై ఎంపీడీవో స్పందిస్తూ వివరాలను త్వరలో అందజేస్తామని,ఇకపై పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

కస్తూర్బా బాలికల రక్షణపై నిర్లక్ష్యం ఆరోపణ

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికల రక్షణ,వసతుల విషయంలో నిర్లక్ష్యం జరుగుతోందని సర్పంచ్ లు ఆరోపించారు.కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో ఒక అమ్మాయి ప్రహరీ గోడ దుంకి అర్ధరాత్రి దాటి వెళ్లిన తీరుపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై సర్పంచులు తప్పుపట్టారు.బాలికల సంరక్షణలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో కూడా పర్యవేక్షణ చేయని అధికారుల తీరు అంధకారంగా ఉందని గజమెత్తారు.బాలికల భద్రత రాత్రి వేళల్లో భద్రతా సిబ్బంది లేక బాలికల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.బాలికల రక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని,వెంటనే పరిస్థితిని మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.కస్తూర్బా పాఠశాలను ఎంపీడీవో స్వయంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించాలని కోరారు.దీనిపై ఎంపీడీవో స్పందిస్తూ త్వరలోనే పాఠశాలను సందర్శించి, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఎల్ నినో ప్రభావంపై చర్చ

ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావంపై ప్రత్యేకంగా చర్చించారు. ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, దీని వల్ల తాగునీటి కొరత, భూగర్భ జలాలు అడుగంటడం, పంటలు ఎండిపోవడం, పశువులకు మేత, నీటి కొరత వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు వివరించారు.అందుకే ముందు జాగ్రత్త చర్యగా గ్రామాల్లోని చెరువులు, కుంటలు, బోర్లు, మిషన్ భగీరథ పైప్ లైన్లను ముందుగానే మరమ్మతు చేయాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు. పంటల విషయంలో తక్కువ నీరు అవసరమయ్యే పంటలు వేసుకోవాలని, రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా సూచనలు ఇవ్వాలని, ఉపాధి హామీ పనుల ద్వారా నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశంలో తీర్మానించారు.ప్రతి గ్రామంలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూడాలని ఎంపీడీవో అధికారులకు సూచించారు. గ్రామాల్లో వచ్చిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామమ్మ మాట్లాడుతూ మండల అభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలని, ఇందులో ఎలాంటి అవకతవకలకు తావు ఉండకూడదన్నారు. గ్రామాల్లో చేపట్టిన పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.అలాగే ఎల్ నినో ప్రభావం వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తాగునీటి సమస్య తలెత్తిన చోట వెంటనే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మండల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో పాల్గొన్న సభ్యులు తమ గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలను ప్రస్తావించగా, వాటిని దశలవారీగా పరిష్కరిస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. ముఖ్యంగా వర్షాకాలంలో గ్రామాల్లో తలెత్తే మురుగునీటి సమస్యను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో మండల అధికారులు, సర్పంచ్ లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చేర్యాల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ నవంబర్ 12(ప్రజా జ్యోతి) చేర్యాలలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన హోమం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాల తో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మీ నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

కరువు రైతులకు రుణ ఉపశమనం కల్పించాలి

ఆర్‌బీఐ మార్గదర్శకాల మేరకు రుణాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలి

బ్యాంకర్ల ను ఆదేశించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): కరువు ప్రభావిత రైతులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక ఉపశమన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ బ్యాంకర్లను ఆదేశించారు. అర్హులైన రైతులకు రుణ పునర్వ్యవస్థీకరణ, రుణ చెల్లింపుల గడువు పొడిగింపు వంటి వెసులుబాట్లు కల్పించాలని సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో బ్యాంకుల పనితీరు, వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధన, వ్యవసాయ రుణాల పంపిణీ, ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరు, కరువు ప్రభావిత రైతులకు అందించాల్సిన ఆర్థిక ఉపశమన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం జిల్లాలోని 20 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించిన నేపథ్యంలో రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉందన్నారు. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం అర్హులైన రైతుల రుణ ఖాతాలను పరిశీలించి, అవసరమైన రుణ పునర్వ్యవస్థీకరణ, రుణ చెల్లింపుల గడువు పొడిగింపు చర్యలు చేపట్టాలని సూచించారు. రైతుల ఆర్థిక పరిస్థితి, పంట నష్టం, తిరిగి రుణాలు చెల్లించే సామర్థ్యాన్ని అంచనా వేసి అర్హులకు అదనపు ఆర్థిక సహాయం అందించాలని తెలిపారు. పంట రుణాలతో పాటు వ్యవసాయ పెట్టుబడి రుణాలు, పశుపోషణ, ఇతర అనుబంధ రంగాలకు సంబంధించిన రుణాలపైనా అవసరమైన ఉపశమన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రుణ పునర్వ్యవస్థీకరణపై రైతులకు అవగాహన కల్పించాలి : రుణ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రుణ ఉపశమన చర్యల్లో బీమా పరిహారం, ప్రభుత్వ ఆర్థిక సహాయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులకు వడ్డీ రాయితీలు, సకాలంలో రుణ చెల్లింపుల ప్రోత్సాహక ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాల్సన్నారు. ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన రుణ ఖాతాలను గుర్తించి, నిర్ణీత గడువులో ఉపశమన చర్యలు అమలు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. సంబంధిత ప్రభుత్వ శాఖలు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేసి కరువు ప్రభావిత రైతులకు అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ డేవిడ్ విల్సన్, మెప్మా పీడీ రవికుమార్, జిల్లా వ్యవసాయ అధికారి కవిత, పరిశ్రమల అధికారి శివకుమార్, రిజర్వ్ బ్యాంక్ ఏజీఎం శ్రీకాంత్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఏజీఎం ఉదయ్ కిరణ్, కెనరా



బ్యాంక్, యూబీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికారులు, వివిధ బ్యాంకుల జిల్లా సమన్వయకర్తలు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రమాద బీమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

దౌల్తాబాద్ నవంబర్, 12(ప్రజాజ్యోతి): దౌల్తాబాద్ మండలంలోని గోఖపసల్వాద్ గ్రామానికి చెందిన అప్పలి సాయప్ప గత కొన్ని రోజుల కిందట సాధారణంగా మరణించడం జరిగింది. ఈ సందర్భంగా అప్పల్లి సాయప్పకు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా కలిగి ఉండటం వల్ల నామినిగా ఉన్న భార్య అప్పలి రామమ్మ కు 2 లక్షల రూపాయల చెక్కు ను అందజేశారు.ఈ సందర్భంగా బలంపేట్ బ్యాంకు మేనేజర్ కోటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రమాద బీమా లను ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రమాద బీమాలో ప్రధానమంత్రి సురక్ష బీమ యోజన, మరియు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకం ఈ రెండిటిలోనూ ఏదైనా ప్రజలు కచ్చితంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొండే మల్లమ్మ , పంచాయతీ కార్యదర్శి , బ్యాంక్ మేనేజర్,ఫీల్డ్ ఆఫీసర్,కొడంగల్ – సీఏఫ్ఎల్ సిబ్బంది, వివోఏ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఈ పథకానికి సంబంధించిన వివరాలు కింద ఇవ్వబడ్డాయి.

ప్రధాన మంత్రి సురక్ష బీమావివరాలు

వార్షిక ప్రీమియం: సంవత్సరానికి కేవలం రూ. 20 రూపాయలు మాత్రమే (జీఎస్టీ వర్తించదు).

వయసు అర్హత: 18 నుంచి 70 సంవత్సరాల మధ్య ఉన్న బ్యాంకు లేదా పోస్టాఫీసు ఖాతాదారులు అర్హులు.



బీమా కవరేజ్:

ప్రమాదవశాత్తు మరణిస్తే: రూ. 2 లక్షలు

పూర్తి వైకల్యం (రెండు కళ్లు లేదా రెండు చేతులు/కాళ్లు కోల్పోతే): రూ. 2 లక్షలు

పాక్షిక వైకల్యం (ఒక కన్ను లేదా ఒక చేయి/కాలు కోల్పోతే): రూ. 1 లక్ష

చెల్లింపు విధానం: ప్రతి సంవత్సరం మే 31 నాటికి ఖాతా నుండి ఆటో-డెబిట్ ద్వారా రూ. 20 కట్ అవుతుంది.

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన అనేది భారత ప్రభుత్వం అందిస్తున్న ఒక సంవత్సర కాలపు జీవిత బీమా పథకం.

ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకం వివరాలు

బీమా కవరేజ్ : ఏదైనా కారణం వల్ల చందాదారు మరణిస్తే వారి నామినీకి రూ. 2,00,000 (రెండు లక్షలు) జీవిత బీమా అందిస్తారు. వయస్సు అర్హత: 18 నుండి 50 సంవత్సరాల వయస్సు గలవారు ఈ పథకంలో చేరవచ్చు (కవరేజ్ 55 సంవత్సరాల వరకు కొనసాగుతుంది).

వార్షిక ప్రీమియం: సంవత్సరానికి రూ. 436/- మాత్రమే. ఈ మొత్తం చందాదారుల బ్యాంకు ఖాతా లేదా పోస్టాఫీసు ఖాతా నుండి ప్రతి సంవత్సరం ఆటో-డెబిట్ అవుతుంది.

విద్యార్థులకు మహిళలు, బాలల భద్రతపై షీ టీమ్ అవగాహన






గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, డ్రగ్స్ నివారణపై ప్రత్యేక అవగాహన

పరిగి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): పరిగి మండల పరిధిలోని డాక్టర్ జగన్మోహన్ స్కూల్‌లో పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మహిళలు, బాలల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఐపీఎస్, పరిగి డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇన్‌చార్జి నర్సింలు, సిబ్బంది సావిత్రి, శోభ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, మానవ అక్రమ రవాణా, జెండర్ ఈక్వాలిటీ, జెండర్ సెన్సిటివిటీ వంటి అంశాలను వివరించారు. అలాగే అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలని, షీ టీమ్ సేవల కోసం 181 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరాలు జరిగితే 1930, బాలల సహాయం కోసం 1098, మాదకద్రవ్యాల నిర్మూలనకు 1908 నంబర్లను వినియోగించుకోవాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత, కమ్యూనిటీ పోలీసింగ్, మద్యపాన నిషేధం, ట్రాఫిక్ నిబంధనలు, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, బాలల భద్రతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. కృష్ణయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి బల్గురి శోభారాణికి జాతీయ స్థాయి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అవార్డు

నవంబర్ 15న న్యూఢిల్లీలో అవార్డు ప్రదానం

పరిగి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) అందించే ప్రతిష్ఠాత్మక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు–2026కు వికారాబాద్ జిల్లాకు చెందిన బల్గురి శోభారాణి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ వెల్లడించారు. పరిగి ప్రాంతంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన రత్నయ్య కుమార్తె బల్గురి శోభారాణి ప్రస్తుతం బొంరాస్‌పేట మండలం నాందార్‌పూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ విధులను అంకితభావంతో నిర్వహించడంతో పాటు గాయనిగా కూడా పలు పురస్కారాలు అందుకున్నారు. విధి నిర్వహణలో చూపుతున్న నిబద్ధత, కళారంగంలో సాధించిన గుర్తింపునకు గాను ఆమెకు జాతీయ స్థాయిలో ఈ పురస్కారం లభించింది.బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎంపికైన శోభారాణికి నవంబర్ 15న న్యూఢిల్లీలో నిర్వహించనున్న 20వ జాతీయ మహాసభలో అవార్డు ప్రదానం చేయనున్నారు. ఈ మేరకు అకాడమీ ఎంపిక లేఖలో పేర్కొంది.శోభారాణికి జాతీయ స్థాయి అవార్డు రావడం పట్ల పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.



కుషాయిగూడ అభివృద్ధికి మరో ముందడుగు -- సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు




ఉప్పల్,నవంబర్ 12, (ప్రజాజ్యోతి): గత అక్టోబర్ 12వ తేదీన కుషాయిగూడ కాలనీ రోడ్ నంబర్ 2లోని హోల్‌సేల్ మార్కెట్ లైన్‌తో పాటు సరస్వతి శిశుమందిర్ పాఠశాల ఎదురుగా ఉన్న వీధిలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు స్వయంగా విచ్చేసి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే.ఆయన శంకుస్థాపన చేసిన సీసీ రోడ్ల నిర్మాణ పనులు నేడు ప్రారంభం కావడం ఎంతో సంతోషకరం. కుషాయిగూడ ప్రజలు, స్థానిక వ్యాపారులు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యలను కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే, ఆయన వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి చొరవ చూపి, అవసరమైన నిధులు మంజూరు చేయించడంతో పాటు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, ఇచ్చిన హామీని కార్యరూపం లోకి తీసుకువచ్చే దిశగా సహకరిస్తున్న ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి కి మా అసోసియేషన్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు.అలాగే పనులను ప్రారంభించిన జిహెచ్ఎంసి అధికారులకు, సహకరిస్తున్న మున్సిపల్ సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి కేటీఆర్ , హరీష్ రావు ఆహ్వానించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ నవంబర్ 12(ప్రజా జ్యోతి) ఈ నెల 19వ తేదీన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్‌లోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నివాసంలో నిర్వహించనున్న అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ , మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణ రావు , కేపీ వివేకానంద్ కలిసి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి నూతన గృహప్రవేశం మరియు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ నవంబర్ 12(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి నూతన గృహప్రవేశం మరియు జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని, బొంగునూరి కిషోర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన గృహప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సొంటి రెడ్డి పున్నారెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, డీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామ సర్పంచి పై దాడి కిపాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలి

. బషీరాబాద్ ఎస్ఐకి ఫిర్యాదు చేసిన గ్రామ సర్పంచ్ , నాయకులు



బషీరాబాద్ నవంబర్ 12 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండల్ నీళ్లపల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ల వేణుగోపాల్ రెడ్డి పై దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని బషీరాబాద్ ఎస్సై కే విట్టల్ కు సర్పంచ్ ఫిర్యాదు చేసినారు. పూర్తి వివరాల్లోనికి వెళితే కే రాములు అక్రమంగా పది రోజుల క్రితం ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని గ్రామపంచాయతీ కార్యదర్శి ,సర్పంచ్, ఉప సర్పంచ్ , కు పీకే పెద్ద వీరప్ప పికే ముత్యప్ప ఫిర్యాదు చేయగా. సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజు నాయక్ అక్కడికి వెళ్లి విచారిస్తుండగా, పీకే నరసింహులు తండ్రి ముత్యప్ప, పీకే రాములు తండ్రి మొగులప్ప ఇద్దరు కలిసి సర్పంచ్ ఉప సర్పంచ్ పై బండరాయితో దాడికి పాల్పడ్డారు. ఉప సర్పంచ్ రాజు పై పాదకక్షలో కుట్ర పని ఉన్నట్లు సమాచారం. బండరాయితో దాడి చేయబోవుగా ప్రమాదము నుండి తప్పించుకున్నారని స్థానికులు చెబుతున్నారు. సర్పంచును ఉపసర్పంచ్ ను చంపివేస్తే మళ్లీ ఎలక్షన్స్ అవుతాయని బెదిరించారు. ఉప సర్పంచ్ రాజు నాయకుడు కులం పేరుతో దూషించడం చంపుతామని బెదిరించడం హెచ్చరించారు. గ్రామస్తులు విడిపించడం జరిగింది. ఇలా ఒక ప్రజా ప్రతినిధుల పై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఇలాంటి వారిపై కఠి చర్యలు తీసుకోవాలని ఎస్ఐ విట్టల్ గురువారం రోజు ఫిర్యాదు చేశారు. ఎస్సై వెంటనే అందుకొని దర్యాప్ చేస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, సర్పంచులు రామ్ శెట్టి, నవీన్ రెడ్డి, కృష్ణ కుమార్, జైపాల్ రెడ్డి, బషీరాబాద్ ఉప సర్పంచ్ రజాక్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి, మధు పటేల్, జమీన్ తదితరులు ఉన్నారు.ం

గ్రామ అభివృద్ధే లక్ష్యం... ప్రజా సౌకర్యాలే ధ్యేయం

మన గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి

సర్పంచ్ సీమా సుల్తానా





బషీరాబాద్ నవంబర్ 12 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామపంచాయతీని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని సర్పంచ్ సీమా సుల్తానా అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరి సహకారం అవసరమని తెలిపారు.మంచినీటి సమస్య కానీ, కరెంటు సమస్య కానీ, రోడ్ల విషయం కానీ, పరిశుభ్రత విషయం కానీ అన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కాలువ పనులు, అడవి సాయన్న ఇంటి నుండి ఊరడమ్మ దేవాలయం వరకు మొరం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ పనుల ద్వారా కాలనీవాసులకు, రైతులకు, గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వాహనాల రాకపోకలకు వీలు కలుగుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలో నడిపిస్తానని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

నల్లగొండలో అఖిల భారత కిసాన్ జాతీయ మహాసభ

నవంబర్ 15న మహా ప్రదర్శన, మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

బహిరంగ సభను జయప్రదం చేయాలి:ఎం. వెంకటయ్య



పరిగి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను పురస్కరించుకుని పరిగి పట్టణంలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య మాట్లాడుతూ, నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేస్తోందని విమర్శించారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. రైతుల ఉద్యమ ఫలితంగా రద్దయిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలను దొడ్డిదారిన మళ్లీ అమలు చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని అన్నారు. రాష్ట్రంలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట నష్టపరిహారం, ఉచిత పంటల బీమా అమలు చేయాలని, బలవంతపు భూసేకరణను నిలిపివేయాలని రైతు సంఘం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తోందని తెలిపారు. రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్ పోరాట కార్యాచరణను రూపొందించేందుకు నల్లగొండలో ఈ జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 15న మధ్యాహ్నం ఒంటి గంటకు నల్లగొండ మర్రిగూడెం బైపాస్ నుంచి ఎన్జీ కళాశాల మైదానం వరకు నిర్వహించే మహా ప్రదర్శనలో, అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే బహిరంగ సభలో పరిగి ప్రాంత రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎం. వెంకటయ్య కోరారు.ంఈ కార్యక్రమంలో ఎం.డి. హబీబ్, హెచ్. సత్తయ్య, రఘురాం, నరసింహులు, వెంకటయ్య, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



దోమ నవంబర్ 12 (ప్రజాజ్యోతి) : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు.రైతులు సన్నరకం,దొడ్డు రకం వడ్లను ప్రభుత్వ సహాయంతో విక్రయించుకోవచ్చని నిర్వహకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో దోమ పిఏసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి,డైరెక్టర్స్ మేడిశెట్టి మల్లేశం,బ్యాగరి శ్రీనివాస్,మోత్కూర్ గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్,పంచాయితీ సెక్రటరీ రవీందర్ రెడ్డి,ఏఈఓ హారిక మరియు వికారాబాద్ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.రామకృష్ణ ధనేశ్వర్ మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి ఓ పూరి గుడిసె దగ్ధం

అగ్నిలో కాలిపోయిన డబ్బులను చూపిస్తున్న మహిళ

ఆర్థిక సహాయం చేసిన కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్





పెద్దేముల్, తాండూరు నవంబర్ 12 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గిర్మాపూర్ గ్రామానికి చెందిన హరిజన సత్తెమ్మ అనే ఒంటరి మహిళా తల దాచుకుంటున్న ఓ పూరి గుడిసె ప్రమాదవశత్తు గ్యాస్ సిలిండర్ పేలి నిప్పు అంటుకొని నివాసం ఉంటున్న పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైపోయింది. దీంతో ఆ గుడిసెలో ఉన్న వంట సామగ్రితో పాటు బట్టలు, నగదు రూ 26వేల రూపాయలు పూర్తిగా కాలిపోయాయి. దీంతో చేసేది లేక స్థానిక పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకురావడంతో ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. ఓవైపు ఉన్నతాధికారులు జరిగిన ఘటనపై విచారణ చేసి నివేదిక పంపించగా, మరోవైపు జరిగిన విషయం తెలుసుకున్న కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధుల బృందం ఆ గ్రామానికి వెళ్లి జరిగిన ఘటనపై ఆరా తీసి ఆ మహిళకు అండగా నిలిచారు. జరిగిన సంఘటన ఓ విపత్తుగా భావించి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఆందోళనలో ఉన్న ఆ మహిళకు కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధుల బృందం సర్వం కోల్పోయిన ఆ మహిళకు రూ 5వేల రూపాయల సహాయం అందించి భరోసా కల్పించారు. ఇక ముందు కూడా మరింత సహాయం అందించేందుకు ముందుకు వస్తామని చెప్పారు. అలాగే గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు ఆ మహిళకు అండగా నిలిచారు. దాచుకున్న రూ 26వేల రూపాయలు కాలిపోవడంతో సగం కాలిన డబ్బులను చేతిలో పట్టుకొని రోధిస్తున్న ఆ మహిళ రోధన అందరిని కలచివేసింది.

వికారాబాద్ డైట్ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రిన్సిపల్ ఎం.ఏ ఘనీ



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): వికారాబాద్ ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్)లో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ప్రిన్సిపాల్ ఎం.ఏ. ఘనీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిలాసఫీ, ఆంగ్లం, వ్యాయామ విద్య, విజువల్ ఆర్ట్స్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సబ్జెక్టులకు సంబంధించి తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో మొత్తం 5 అతిథి అధ్యాపక పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 13 నుంచి 16వ తేదీలోగా ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ, వికారాబాద్‌లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. విశ్రాంత అధ్యాపకులు 65 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని, నిరుద్యోగ అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టుల్లో పీజీతో పాటు ఎం.ఎడ్. అర్హత కలిగి ఉండాలని తెలిపారు. పోస్టులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 9491492900, 9866105909 నంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

గ్యాస్ సిలిండర్ పేలి సర్వం కోల్పోయిన ఒంటరి మహిళా

-ప్రభుత్వం ద్వారా అన్ని విధాల ఆదుకుంటాం

-ఫోన్ ద్వారా పరామర్శించిన ఎమ్మెల్యే బీఎంఆర్



పెద్దేముల్,తాండూరు నవంబర్ 12 ప్రజా జ్యోతి :-పెద్దేముల్ మండలం గిర్మాపూర్ గ్రామంలో ఓ పూరి గుడిసెలో తల దాచుకుంటున్న హరిజన్ సత్తెమ్మ అనే మహిళా కు తీరని రోదన మిగిల్చింది. ఈ ఘటనలో దాచుకున్న రూ 26 వేల రూపాయలతో పాటు బంగారం నగలు,బట్టలు వంట సామాగ్రి అంతా కోల్పోయిన మహిళా కు అండుగా నిలవడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు కృషి చేస్తానని తాండూర్ ఎమ్మెల్యే భరోసా కల్పించారు. బాధిత కుటుంబానికి నష్టం వాటిల్లిన విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు లొంక నర్సింలు, స్థానిక సర్పంచ్ శివరాం నాయక్ ద్వారా సమాచారం తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వెంటనే స్పందించారు.బాధిత కుటుంబాన్ని ఫోన్ ద్వారా పరామర్శించిన ఎమ్మెల్యే ఏమాత్రం అదర్య పడొద్దని ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం తరఫున అందాల్సిన సహాయాన్ని అందించేందుకు కృషి చేయడంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం తో పాటు వ్యక్తిగతంగా కూడా కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

అయ్యప్ప స్వాములకు ఎమ్మెల్యే శ్రీగణేష్ అల్పాహార వితరణ

తాడ్‌బండ్ హనుమాన్ ఆలయంలో 41 రోజుల దీక్ష ప్రారంభం సందర్భంగా సేవా కార్యక్రమం

ఎస్ జి ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొదటి రోజు అల్పాహార పంపిణీ





బోయిన్ పల్లి, నవంబర్ 12.(ప్రజా జ్యోతి): అయ్యప్ప స్వాముల 41 రోజుల మండల దీక్ష ప్రారంభం సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలోని గ+ఖీ (శ్రీగణేష్) ఫౌండేషన్ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తాడ్‌బండ్‌లోని హనుమాన్ ఆలయం వద్ద మొదటి రోజు అయ్యప్ప స్వాములకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ స్వయంగా అయ్యప్ప స్వాములకు భక్తిశ్రద్ధలతో అల్పాహారం అందించి వారి సేవలో భాగస్వాములయ్యారు. భక్తితో పాటు సేవాభావాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.అయ్యప్ప స్వాముల ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆకాంక్షించారు. భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందాన్నిస్తుందని పేర్కొన్నారు.

తలకొండపల్లిలో పాఠశాలల నిధుల లెక్కలు చెప్పాల్సిందే.. సర్పంచ్ ల డిమాండ్





తలకొండపల్లి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతారామమ్మ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పాఠశాలలకు వచ్చిన నిధుల అంశంపై సర్పంచ్ లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పాఠశాలలకు వచ్చిన నిధుల వివరాలు వెల్లడించడం లేదని సర్పంచ్ లు ఆరోపించారు. ఏ పాఠశాలకు ఎంత నిధులు వచ్చాయి, ఏ పనులకు ఎంత ఖర్చు చేశారో లెక్కలు చెప్పడం లేదని మండిపడ్డారు. గ్రామ సభల్లో సర్పంచ్ లను సంప్రదించకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారని, పాఠశాలల మరమ్మతు పనులు, మౌలిక వసతుల కల్పనలో పారదర్శకత లేదని ఆరోపించారు.ప్రతి పాఠశాల వారీగా వచ్చిన నిధులు, ఖర్చు చేసిన వివరాలను వెంటనే బహిర్గతం చేయాలని సర్పంచ్ లు డిమాండ్ చేశారు. నిధుల వినియోగంలో అవకతవకలు జరుగుతున్నాయన్న అనుమానాలు వ్యక్తం చేస్తూ, పూర్తి వివరాలతో కూడిన నివేదికను తమకు అందజేయాలని కోరారు.ఇకపై పాఠశాలలకు సంబంధించిన ఏ పనైనా సర్పంచ్ లకు తెలియజేసి, వారి సమక్షంలోనే చేపట్టాలని సూచించారు. సర్పంచ్ లకు తెలియకుండా ఎలాంటి పనులు చేయవద్దని స్పష్టం చేశారు.దీనిపై ఎంపీడీవో సీతారామమ్మ స్పందిస్తూ నిధుల వివరాలను త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇకపై పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో మండల అధికారులు, సర్పంచ్ లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో బాలికల రక్షణలో నిర్లక్ష్యం.. సర్పంచ్ ల ఆగ్రహం



తలకొండపల్లి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతారామమ్మ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికల రక్షణ, వసతుల విషయంలో ప్రజాజ్యోతి పత్రికలో వచ్చిన కథనంపై తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోందని వెంకట్రావుపేట సర్పంచ్ ఇమిడి మహేష్ ఆరోపించారు. ఇటీవల ఓ విద్యార్థిని పాఠశాల ప్రహరీ గోడ దూకి అర్ధరాత్రి పారిపోయిన విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు.రాత్రి వేళల్లో భద్రతా సిబ్బంది లేక బాలికల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. బాలికల రక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని, వెంటనే పరిస్థితిని మెరుగుపరచాలని సర్పంచ్ లు డిమాండ్ చేశారు.కస్తూర్బా పాఠశాలను ఎంపీడీవో స్వయంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. ప్రహరీ గోడ పెంచాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎంపీడీవో సీతారామమ్మ స్పందిస్తూ త్వరలోనే పాఠశాలను సందర్శించి, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.సమావేశంలో మండల అధికారులు, సర్పంచ్ లు,ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పితలాటకం

హైదరాబాద్ : తెలంగాణలో అధికార పగ్గాలు చేపట్టి డిసెంబర్ 7 నాటికి మూడేళ్లు పూర్తి చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్పొరేషన్లు, కమిషన్లు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవుల భర్తీ ఒక కత్తిమీద సాములా మారింది. అధికారం చేపట్టిన కొత్తలో పదవులు ఆశించి నిరాశ చెందిన ద్వితీయ శ్రేణి నాయకత్వం, పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేసిన కేడర్ నుంచి ఒత్తిడి తీవ్రమవుతున్న వేళ.. నిర్ణయాలు మాత్రం నిరవధికంగా వాయిదా పడుతున్నాయి. ఒకవైపు పార్టీ సంస్థాగత బలోపేతం, మరోవైపు భవిష్యత్ ఎన్నికల ముఖచిత్రం.. ఈ రెండింటి సమతూకం కుదరకపోవడమే ఈ రాజకీయ ప్రతిష్టంభనకు ప్రధాన కారణం.రాష్ట్రంలోని మెజారిటీ కార్పొరేషన్లు, కమిషన్లు ప్రస్తుతం నడిపించే నాయకుడు లేక ఖాళీగా దర్శనమిస్తున్నాయి. 2024లో నియమితులైన పలువురు ఛైర్మన్లు, పాలకమండలి సభ్యుల పదవీకాలం జూలై, ఆగస్టు నెలల్లోనే ముగిసింది. మిగిలిన విభాగాల్లోనూ పూర్తిస్థాయి నియామకాలు చేపట్టలేదు. నెలాఖరుకల్లా కొలిక్కి వస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పలుమార్లు సంకేతాలిచ్చినప్పటికీ, గ్రౌండ్ లెవల్‌లో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఇప్పటికే రేవంత్ రెడ్డి, మహేష్ గౌడ్ మధ్య జరిగిన చర్చల్లో దాదాపు 15 కార్పొరేషన్లు, కమిషన్ల ఛైర్మన్లు, సభ్యుల ఎంపికపై ప్రాథమిక అవగాహన కుదిరినప్పటికీ, మిగిలిన కీలక విభాగాల విషయంలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. దీనికితోడు లండన్ వర్సిటీలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న రాష్ట్ర వ్యవహారాల



ఇన్‌ఛార్జ్ మీనాక్షీ నటరాజన్ అందుబాటులో లేకపోవడం కూడా ప్రక్రియలో జాప్యానికి కారణంగా కనిపిస్తోంది.తాజా సమాచారం ప్రకారం ఈ నెల 12న లేదా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి రోజైన నవంబరు 19న తొలి విడత నామినేటెడ్ పదవుల జాబితా వెలువడవచ్చనే ప్రచారం బలంగా సాగుతోంది. అయితే నవంబరు 12, 13, 14 తేదీల్లో హెచ్ఐసీసీలో జరిగే ప్రతిష్టాత్మక 'భారత్ సమ్మిట్'కు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ హాజరయ్యే అవకాశాలు ఉన్నందున, వారి రాకను బట్టి తుది భేటీ ఉండనుంది. ఒకవేళ ఇక్కడ కూడా పీటముడి వీడకపోతే స్థానిక సంస్థల ఎన్నికల వరకు ఈ వ్యవహారం వాయిదా పడే ప్రమాదముంది. ఈ దఫా రెన్యూవల్ కేవలం నిర్మలా జగ్గారెడ్డి, ప్రీతమ్, బెల్లయ్యనాయక్, శివసేనారెడ్డి సహా ఆరుగురికి మించి ఉండకపోవచ్చని సమాచారం. మెజారిటీ స్థానాలను కొత్త ముఖాలకే కేటాయించి అసంతృప్తిని చల్లార్చాలని అధిష్ఠానం భావిస్తోంది.మరోవైపు గవర్నర్ కోటా కింద భర్తీ చేయాల్సిన మూడు ఎమ్మెల్సీ స్థానాల ప్రక్రియను డిసెంబర్ రెండో లేదా మూడో వారం వరకు కాంగ్రెస్ వ్యూహాత్మకంగా పక్కనబెట్టింది. ముందుగా కార్పొరేషన్లను తేల్చి, ఆ తర్వాతే మండలి లెక్కలు తేల్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ నిర్ణయించారు. 2027 మార్చిలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమీకరణాలు ఈ వాయిదా వెనుక దాగి ఉన్నాయి. ముఖ్యంగా మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం సీఎం సొంత జిల్లాను కలుపుకుని ఉండటంతో అక్కడ పాగా వేయడం ప్రతిష్టాత్మకంగా మారింది.

దీనిని దృష్టిలో ఉంచుకుని గవర్నర్ కోటా ఎమ్మెల్సీల్లో ఇద్దరు బీసీలకు, ఒక బ్రాహ్మణ సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలనే ఫార్ములా తెరపైకి వచ్చింది. బీసీల కోటాలో పద్మశాలీతో పాటు మున్నూరు కాపు లేదా ముదిరాజ్ వర్గానికి చోటు కల్పించాలని యోచిస్తుండగా, బీఆర్ఎస్, బీజేపీలు బ్రాహ్మణ సామాజిక వర్గానికి ఇచ్చిన ప్రాధాన్యతను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ కూడా ఆ వర్గాన్ని ప్రసన్నం చేసుకునే ఎత్తుగడ వేస్తోంది. మిగిలిన రెండేళ్ల పదవీకాలాన్ని సద్వినియోగం చేసుకుని, రాబోయే సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధపడాలని చూస్తున్న ఆశావహుల లాబీయింగ్ తారస్థాయికి చేరింది. అసంతృప్తి పెచ్చరిల్లకుండా, అన్ని వర్గాలనూ ఏకతాటిపై నిలపడం నాయకత్వానికి పెను పరీక్షగా మారింది

కవిత పార్టీ సత్తా చాటుతుందా

వరంగల్ : తెలంగాణ రక్షణ సేన ఏర్పాటు తర్వాత తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న కల్వకుంట్ల కవిత.. రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు శ్రీకాంత్ గౌడ్, ఆకాశ్ కొల్లూరును అభ్యర్థులుగా ప్రకటించారు. బీసీ వర్గానికి చెందిన విద్యార్థి నాయకులకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. 75 నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీని స్థాపించిన తర్వాత మాజీ సీఎం కేసీఆర్ తనయ.. కల్వకుంట్ల కవిత తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. రాష్ట్రంలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఆమె తన పార్టీ తరఫున అభ్యర్థులను ప్రకటించి, ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన శ్రీకాంత్ గౌడ్, ఆకాశ్ కొల్లూరులను కవిత ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బరిలోకి దించారు. ఏ మాత్రం రాజకీయ నేపథ్యం లేని, చదువుకున్న విద్యార్థి నాయకులకు (కాకతీయ, ఉస్మానియా విశ్వవిద్యాలయాల విద్యార్థులు) టికెట్లు ఇచ్చామని కవిత చెబుతున్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ఈ ఎన్నికల్లో పట్టభద్రులు బుద్ధి చెప్పాలని కవిత పిలుపునిచ్చారు. ఈ పార్టీలు ప్రజలను వేధిస్తున్నాయని.. ప్రజలకు ప్రత్యామ్నాయం ఎవరైనా ఉంటే అది తామేనని ఆమె చెప్పడం గమనార్హం. రాష్ట్రంలో సుమారు 80 లక్షల మంది పట్టభద్రులు ఉన్నప్పటికీ ఓటు నమోదు తక్కువగా ఉందని, గ్రాడ్యుయేట్లు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కవిత కోరారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో టీఆర్ ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బుధవారం ప్రచార వాహనాలను ప్రారంభించిన కవిత, సింగరేణి ప్రాంతంతో పాటు నల్గొండ, ఆదిలాబాద్, మెదక్ తదితర 75 నియోజకవర్గాల పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. రాజకీయ సవాళ్లు బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి సొంత పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత కవిత ఎదుర్కొంటున్న మొదటి ఎన్నికలు ఇవే కావడం గమనార్హం. కొత్త పార్టీకి క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ నిర్మించుకోవడం, ప్రధాన పార్టీల ఆర్థిక బలాన్ని తట్టుకోవడం ఆమె ముందున్న ప్రధాన సవాళ్లుగా పరిశీలకులు చెబుతున్నారు. అంతేకాదు.. విద్యావంతులు ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుంటారు. సో.. ఈ క్రమంలో కవితకు విద్యావంతుల్లో ఏమేరకు ప్రభావం ఉంది? వారు ఏమేరకు ఆమెను స్వాగతిస్తున్నారన్న విషయం కూడా స్పష్టం అవుతుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు



డిసెంబర్ నుంచి డేంజర్ బెల్స్...

హైదరాబాద్ : అప్పట్లో 2002 సంవత్సరం.. ఇప్పటికీ ఆ కరువు కరాళనృత్యం అందరి మదిలో ఉంది. తెలుగునాట తీవ్రమైన కరువొచ్చింది.. నీళ్ల కోసం బిందెలు సైకిళ్లకు కట్టుకొని పొలాల వద్దకు వెళ్లి మిగిలిన కాసిన్ని నీటిని తెచ్చుకొని జనాలు తమ అవసరాలు తీర్చుకున్న పరిస్థితి. అప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా బిందెలు మోస్తూ వెళుతున్న దృశ్యాలే.... రైతులు అయితే పిట్టల్లా రాలారు. కరెంట్ లేక, తాగునీటి సౌకర్యం లేక జనాలు హరిగోస పడ్డారు. అంతటి తీవ్రమైన కరువు ఇప్పుడు ఎల్ నినోతో మరోసారి రాబోతోంది. ఈసారి హైదరాబాద్ మహానగరానికి అది పొంచి ఉంది. డిసెంబర్ నుంచే ఆ డేంజర్ బెల్స్ మోగనున్నాయి. హైదరాబాద్ ప్రజల గొంతులో ఇప్పుడు పచ్చి వెలక్కాయ పడింది. వేసవి దాహార్తి గురించి మనం ప్రతీ ఏడాదీ వింటూనే ఉంటాం.. కానీ ఈసారి వేసవి రావాల్సిన అవసరం కూడా లేదేమో అనిపిస్తోంది. చలికాలం ముగిసేలోపే అంటే సరిగ్గా డిసెంబర్ నెల నుంచే హైదరాబాద్‌కు 'కన్నీటి' కష్టాలు మొదలు కానున్నాయనే వార్త తెలంగాణ ప్రజలను.. ముఖ్యంగా నగరవాసులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఒకప్పుడు నిండుగా ప్రవహించే చెరువులు.. కుంటలతో కళకళలాడిన హైదరాబాద్ తాగునీటి వనరులు ఇప్పుడు బొట్టు నీటికి కూడా అల్లాడే పరిస్థితి దాపురిస్తోంది. హైదరాబాద్‌కు ప్రధానంగా తాగునీటిని అందించే సింగూరు.. మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు మునుపెన్నడూ లేనంతగా క్షీణించి పోతున్నాయి. డిసెంబర్ నాటికి ఈ రిజర్వాయర్లలో నీటి మట్టం కేవలం 10 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్న జలమండలి అంచనాలు గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నాయి. ఈ నీటి సంక్షోభం ప్రభావం ప్రధానంగా పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ సిటీలో భాగమైన హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, నార్సింగి, కోకాపేట వంటి ఐటీ హబ్‌లపై దారుణంగా పడనుంది. శేరిలింగంపల్లిలో ఏకంగా 80 శాతం.. జూబ్లీహిల్స్‌లో 50 శాతం వరకు నీటి సరఫరా నిలిచిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. రోజుకు సుమారు 10 కోట్ల గ్యాలన్ల నీటి లోటు ఏర్పడితే.. ఉదయాన్నే లేచి కుళాయి తిప్పితే చుక్క నీరు రాకపోతే.. పిల్లలను స్కూళ్లకు.. ఉద్యోగాలకు పంపే కుటుంబాల పరిస్థితి ఎంత నరకప్రాయంగా మారుతుందో ఊహించుకోవడానికే భయమేస్తోంది. రూ.కోట్లు వెచ్చించి కొనుక్కున్న ప్లాట్లు.. 40 అంతస్తుల విలాసవంతమైన ఫ్లాట్లు ఉన్నా.. గొంతు తడుపుకోవడానికి గుక్కెడు నీళ్లు లేకపోతే ఆ అభివృద్ధికి అర్థమేముంది? వందల అడుగులు తవ్వినా భూగర్భ జలాలు ఊరని పరిస్థితి నెలకొంటుంది.. రోజువారీ అవసరాల కోసం ట్యాంకర్ల వెంట బకెట్లతో పరుగులు తీయాల్సిన దుస్థితి వస్తే సామాన్య.. మధ్యతరగతి కుటుంబాల బతుకులు మరింత భారమవుతాయి. కనీస అవసరమైన మంచి నీరు కూడా ఖరీదైన వ్యాపారంగా మారిపోకముందే.. ప్రభుత్వం, జలమండలి అధికారులు తక్షణమే స్పందించాలి. ప్రత్యామ్నాయ గోదావరి జలాల తరలింపు వేగవంతం చేసి.. లీకేజీలను అరికట్టి నగర దాహార్తిని తీర్చకపోతే.. నగరంలో వికాసం కాదు.. వినాశనమే మిగులుతుంది. ఎందుకంటే ఎన్ని ఫ్లైఓవర్లు కట్టినా.. ఎన్ని ఆకాశహర్మ్యాలు నిర్మించినా చివరకు మనిషికి కావాల్సింది గుక్కెడు మంచినీళ్లే..

కరువు మండలాల్లో రుణాల వసూళ్లకు బ్రేక్

హైదరాబాద్ : తెలంగాణలో కరువు పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు భారీ ఊరట లభించనుంది. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రభుత్వం రాష్ట్రంలో 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మండలాల్లో రైతులు తీసుకున్న పాత రుణాల వసూళ్లను 12 నెలల పాటు నిలిపివేయాలని నిర్ణయించింది. అంతేకాదు.. రుణాలు తిరిగి చెల్లించేందుకు రైతులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు గడువు కల్పించనుంది. దీంతో అప్పుల చెల్లింపుల విషయంలో రైతులకు కొంత ఉపశమనం లభించనుంది.రాష్ట్రంలోని కరువు పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫారసుల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రతిపాదనకు బ్యాంకర్లు కూడా సూత్రప్రాయంగా అంగీకరించారు. మంగళవారం ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) ప్రత్యేక సమావేశంలో ఈ మేరకు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బ్యాంకర్లతో మాట్లాడారు. కరువు కారణంగా పంటలు దెబ్బతిని ఇబ్బందులు పడుతున్న రైతుల నుంచి ప్రస్తుతం ఉన్న రుణాలను వెంటనే వసూలు చేయకుండా మారటోరియం అమలు చేయాలని కోరారు. అలాగే రానున్న రబీ సీజన్‌లో సాగు పనుల కోసం రైతులకు కొత్త రుణాలు కూడా ఇవ్వాలని సూచించారు.బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం.. ఓ మోస్తరు కరువు ఉన్న 254 మండలాల్లో రైతుల రుణాల వసూళ్లను 12 నెలల పాటు నిలిపివేస్తారు. ఈ రుణాలను తిరిగి చెల్లించేందుకు రైతులకు 36 నెలల గడువు కల్పిస్తారు. అంటే మూడేళ్లలోపు రుణాలను చెల్లించాల్సి ఉంటుంది. అదే తీవ్ర కరువు పరిస్థితులు ఉన్న 111 మండలాల్లోనూ 12 నెలల పాటు రుణాల వసూళ్లు నిలిపివేస్తారు. అయితే ఈ మండలాల రైతులకు రుణాల చెల్లింపునకు 60 నెలల గడువు ఇవ్వనున్నారు. అంటే ఐదేళ్లలోపు రుణాలు తిరిగి చెల్లించే అవకాశం ఉంటుంది.మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. మారటోరియం కోసం రైతులు ప్రత్యేకంగా ముందుకొచ్చినా, రాకపోయినా బ్యాంకులే అర్హులైన రైతులను గుర్తించి ఉపశమన చర్యలు చేపట్టనున్నాయి. రైతుల బ్యాంకు ఖాతాలను పరిశీలించి అర్హులకు మారటోరియం అమలు చేయడంతో పాటు రబీ సీజన్‌కు కొత్త రుణాలు కూడా మంజూరు చేయనున్నారు.ఫామ్‌లు అన్వేషించండిమారటోరియం అమలయ్యే 12 నెలల కాలానికి రైతుల రుణాలపై పడే వడ్డీ భారాన్ని తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం ఆ వడ్డీని రాయితీ రూపంలో సర్దుబాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనుంది. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల వివరాలను 15 రోజుల్లోగా రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) సీఐఎంఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర బ్యాంకర్ల సమావేశం నిర్ణయించింది.

ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్ సిద్ధం



హైదరాబాద్ : హైదరాబాద్ శివార్లలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన 'ఫ్యూచర్ సిటీ' మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. సింగపూర్‌కు చెందిన ప్రఖ్యాత సంస్థ 'డీపీ ఆర్కిటెక్ట్స్' అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ ప్రణాళికను రూపొందించింది. మొత్తం 1.80 లక్షల ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకోనున్న ఈ నగరం మాస్టర్ ప్లాన్‌ను త్వరలో జరిగే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్కరించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.పురపాలక శాఖ అధికారుల సమాచారం ప్రకారం, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) పరిధిలోని 7 మండలాలు, 71 రెవెన్యూ గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రణాళికను రూపొందించారు. నగరాల అస్తవ్యస్త విస్తరణకు అడ్డుకట్ట వేస్తూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటం దీని ముఖ్య ఉద్దేశం. భూ వినియోగ ప్రణాళిక కింద వ్యవసాయ, నివాస, పారిశ్రామిక, వాణిజ్య, పర్యావరణ పరిరక్షణ ప్రాంతాలను స్పష్టంగా విభజించారు. పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తూనే ఉద్యోగుల నివాసాలు, విద్య, వైద్యం వంటి సామాజిక వసతులపై దృష్టి సారించారు.2047 నాటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ ప్లాన్‌లో రవాణా సౌకర్యాలకు పెద్దపీట వేశారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులను అనుసంధానించనున్నారు. పర్యావరణ అనుమతులపై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌లో పిటిషన్ దాఖలు కావడంతో, చెరువులు, నాలాలు, అటవీ ప్రాంతాల పరిరక్షణకు ఈ ప్రణాళికలో స్పష్టమైన మార్గదర్శకాలు చేర్చారు.ఈ మాస్టర్ ప్లాన్‌లో వివిధ రంగాలకు ప్రత్యేక జోన్లను కేటాయించారు. ఇందులో లైఫ్ సైన్సెస్ హబ్‌కు 4,000 ఎకరాలు, నివాస ప్రాంతాలకు 2,477 ఎకరాలు, ఎలక్ట్రిక్ వాహనాలు-ఎనర్జీ పార్కులకు 1,976 ఎకరాలు కేటాయించారు. అలాగే హెల్త్ సిటీకి 594 ఎకరాలు, ఏఐ సిటీకి 403 ఎకరాలు, డేటా సెంటర్ హబ్‌కు 313 ఎకరాలు, ఎడ్యుకేషన్ హబ్‌కు 255 ఎకరాలు కేటాయించారు.మరోవైపు, మాస్టర్ ప్లాన్ సిద్ధమైన నేపథ్యంలో తమ భూములు ఏ జోన్ పరిధిలోకి వస్తాయోనన్న ఆందోళన రైతులు, భూ యజమానులు, రియల్ ఎస్టేట్ వర్గాల్లో నెలకొంది. రైతుల హక్కులు, భూసేకరణ, పరిహారం వంటి అంశాలపై ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్‌కు దక్షిణంగా రంగారెడ్డి జిల్లాలో ఓఆర్ఆర్, శ్రీశైలం, నాగార్జునసాగర్ హైవేల మధ్య విస్తరించి ఉన్న ఈ నగరాన్ని 'నెట్-జీరో స్మార్ట్ సిటీ'గా అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం.